teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 359 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 23 మే 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పోలీసు శాఖలో కొనసాగుతున్న బదిలీ పర్వం

### రాష్ట్ర వ్యాప్తంగా 30 మంది ఏఎస్పీలను బదిలీలు


### డీజీపీ జితేందర్ అధికారిక ఉత్తర్వులు జారీ

తెలంగాణ బ్యూరో, మే 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పోలీసు శాఖలో బదిలీ పర్వం కొనసాగుతోంది. ఈ మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 30 మంది ఏఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ గురువారం మధ్యాహ్నం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, రెండు రోజుల క్రితమే 77 మంది డీఎస్పీలు, అదేవిధంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్ల పరిధిలో 27 మంది ఏసీపీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే, వరుస ట్రాన్స్‌ఫర్లు అటు సంబంధిత శాఖ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి.





# దేశంలో కరోనా డేంజర్ బెల్స్



దేశవ్యాప్తంగా 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదు

కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కేసులు

వీటిలో కొన్ని కేసులు ఒమిక్రాన్ JN 1 వేరియంట్

కేంద్ర ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు

తక్కువ ప్రమాదకరమైనదే కానీ జాగ్రత్తగా ఉండాలని సూచన

దేశంలో కరోనా డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కేసులు గుర్తించబడ్డాయి. వీటిలో కొన్ని కేసులు ఒమిక్రాన్ JN 1 వేరియంట్ కు సంబంధించినవి కూడా ఉన్నాయి.



02

## పోలీసులు చేసిన ఆరోపణలు అవాస్తవం

ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేయలేదు

కోర్టుకు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జూన్ 12న తీర్పు ప్రకటించనున్న కోర్ట్



# తెలంగాణ రాజకీయాల్లో సంచలనం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ

మొత్తం 6 పేజీలతో లేఖ రాసిన కవిత

పాజిటివ్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ ప్రస్తావన

హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. ఈ లేఖ మొత్తం 6 పేజీలు ఉంది. పాజిటివ్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ పలు విషయాలను ఇందులో ప్రస్తావించారు. లేఖలో ముఖ్యంగా కవిత వరంగల్ బహిరంగ సభ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసినట్టు కనిపిస్తోంది. వరంగల్ సభలో కేసీఆర్ స్టేజ్ పైకి వచ్చే ముందు సీనియర్ నేతలు మాట్లాడి ఉండాల్సిందని లేఖలో పేర్కొన్నారు. అంతే కాకుండా

మిగతా 2 లో

## జూన్ 2న 5లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం

తోడ్పాటు అందించాలని బ్యాంకర్లను కోరిన డిప్యూటీ సీఎం




హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకం మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని నిర్దేశించుకున్న ఈ లక్ష్యాన్ని అనుకున్న సమయంలోగా చేరుకోవడానికి తగిన తోడ్పాటు అందించాలని బ్యాంకర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. గురువారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో మాట్లాడిన ఆయన 2025-26 వార్షిక

మిగతా 2 లో



02


## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ప్రభాకర్ రావుకు ప్రోక్లేయిమ్ నోటీసులు జారీ

జూన్ 28లోపు నాంపల్లి కోర్టులో హాజరు కావాలని ఆదేశాలు

## ఏర్పాటైన వాటర్ రిసోర్స్ రికవర్ సెల్ కమిటీ

జీవో జారీ చేసిన సీఎస్ రామకృష్ణ రావు




02

# పాక్‌ను మోకాళ్ల మీద నిలబెట్టిన త్రివిధ దళాలు

ఉగ్రవాదులను ముక్కలు ముక్కలు చేశాం

ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని మోడి సంచలన వ్యాఖ్యలు



న్యూ ఢిల్లీ, మే 22 (తీన్మార్ న్యూస్): పహెల్గాంలో రక్తపుటేరులు పారించిన పాకిస్తాన్ ఉగ్రవాదులను ముక్కలు ముక్కలు చేశామని ఆపరేషన్ సిందూర్ ద్వారా మన త్రివిధ దళాలు పాక్ ను మోకాళ్ల మీద నిలబెట్టాయని ప్రధాని నరేంద్ర మోడి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22 పహెల్గాంలో ఉగ్రవాదులు మతాన్ని అడిగి మరీ మన తల్లుల సిందూరాన్ని దూరం చేస్తే ఈఘటనకు జవాబుగా 22 నిమిషాల్లోనే శత్రువులను

మిగతా 2 లో




## కాళేశ్వరంపై కమిషన్ నోటీసుల పేరుతో నీచ రాజకీయాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

మీడియా చిట్ చాట్‌లో సంచలన వాఖ్యలు

హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ నోటీసుల పేరుతో నీచ రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పైన చేసిన దుష్ప్రచారం తేలిపోయిందని, బుధవారం సుప్రీంకోర్టు సాక్షిగా నిజాలు బయటకు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై చేస్తున్న

మిగతా 2 లో




## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి

పండుగను తలపించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి

ఉన్నతాధికారులను ఆదేశించిన చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు

.. వివరాలు 2లో




## గ్రూప్ 2 అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన

సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు షెడ్యూల్ విడుదల

ఈనెల 27 నుంచి జూన్ 10 వరకు సర్టిఫికెట్ల పరిశీలన

## తెలంగాణలో వేగంగా రైల్వేల అభివృద్ధి

దేశ వ్యాప్తంగా మొత్తం 103 అమృత్ స్టేషన్ల ప్రారంభోత్సవం

కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి



హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రైల్వేల అభివృద్ధి వేగంగా ముందుకు తీసుకువెళ్తున్నామని. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి




## విద్యార్థులకు ఎన్టీయే నుంచి కీలక అప్‌డేట్


సైనిక్ స్కూల్స్ ఫలితాలు, కటాఫ్ మార్కులు విడుదల

త్వరలో కౌన్సిలింగ్ తేదీలను ప్రకటించనున్న కేంద్రం

.. వివరాలు 2లో

# దేశంలో కరోనా డేంజర్ బెల్స్

న్యూ ఢిల్లీ, తీన్మార్ న్యూస్): దేశంలో కరోనా డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కేసులు గుర్తించబడ్డాయి. వీటిలో కొన్ని కేసులు ఒమిక్రాన్ JN.1 వేరియంట్ కు సంబంధించినవి కూడా ఉన్నాయి. దేశంలో పెరుగుతున్న కరోనా కేసుల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ ప్రజలకు, అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వాడాలని, దూరం పాటించాలని ప్రజలకు సూచించింది. ఆసుపత్రుల్లో కోవిడ్ వార్డులు, టెస్టింగ్ కిట్స్, ఐసీయూ బెడ్స్, ఆక్సిజన్, వెంటిలేటర్లు సిద్ధం చేయాలని రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. కాగా ఇటీవల ముంబై కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో ఇద్దరు (59 ఏళ్ల మహిళ, 14 ఏళ్ల బాలుడు) కోవిడ్‌తో మరణించారు. దీంతో కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తం అయ్యి రాష్ట్రాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు పరిస్థితి అదుపులో ఉందని, భయపడాల్సిన అవసరం లేదని కేంద్రం తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వేరియంట్ తక్కువ ప్రమాదకరమైనదే అని, కానీ జాగ్రత్తగా ఉండాలని సూచించింది.



# గ్రూప్ 2 అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన

హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): గ్రూప్ 2 అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన జారీ చేసింది. గ్రూప్ 2 అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 27 నుంచి జూన్ 10 వరకు అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించనున్నట్టు పేర్కొంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే వారికి సమాచారం అందించామని మిగిలిన వివరాల కోసం కమిషన్ వెబ్సైట్ https://www.tspsc.gov.inను సందర్శించాలని కోరింది. కాగా రాష్ట్రంలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీ కోసం 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో రాత పరీక్షలు నిర్వహించారు. వీటికి సంబంధించి జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ ను మార్చిలో విడుదల చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేసి, తుది ఫలితాలను విడుదల చేయాలని టీజీపీఎస్సీ లక్ష్యంగా పెట్టుకుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ సంతకం చేసిన ఫోటోకాపీ తీసుకురావాలని తెలిపింది. ఏదైనా కారణం వల్ల హాజరుకాలేని అభ్యర్థులను, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటిస్తామని కీలక సూచన చేసింది. ఆ ఖాళీల కోసం అదనంగా ఇతర అభ్యర్థులను పిలుస్తామని వెల్లడించింది.

# కాళేశ్వరంపై కమిషన్ నోటీసుల పేరుతో నీచ రాజకీయాలు




మొదటి పేజీ తరువాయి

దుష్ప్రచారం కూడా త్వరలో తేలిపోతుందన్నారు. ప్రజాపాలన పర్సంటేజీ పాలనగా మారిందని, దాని నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ నోటీసులు అని ఆరోపించారు. కమీషన్లు బయటపడుతున్నాయనేప్రస్తుతం నోటీసుల పేరిట తమాషాలు చేస్తున్నారని మండిపడ్డారు. జస్టిస్ ఘోష్ తన నివేదిక పూర్తయిందని, విచారణ పూర్తయిందన్నారని చెప్పుకొచ్చారు. అయితే మళ్లీ ఎందుకు పొడిగించారు? ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం నోటీసులు ఇప్పటిదాకా నేరుగా అందినట్లు సమాచారం లేదని, అందిన తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్ని బ్యారేజీలను కూలగొట్టి మళ్లీ టెండర్లు పిలిచి, 20 నుంచి 30 శాతం కమీషన్లు తీసుకోవాలన్నదే ఈ నోటీసుల అసలు ఎజెండా అని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డిలో అపరిచితుడు ఉన్నాడని, ఆయనకు భయంకరమైన మానసిక వ్యాధి ఉందని విమర్శించారు. మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ అనే మానసిక రుగ్మతతో ఉన్నారని తీవ్ర విమర్శలు చేశారు. అందుకే ఒకే అంశంపై ఆయన రోజుకోలా మాట్లాడతారని అన్నారు. రాష్ట్రంలో 580 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, సీఎం అందాల పోటీలో ఉండటం కరెక్టా? అని ప్రశ్నించారు. అన్నదాతల ధాన్యం వర్షంలో కొట్టుకుపోతుంటే, అందాల పోటీలకు రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద ప్రమాదం జరిగితే ఒక్కసారి పోనీ రేవంత్ రెడ్డి అందాల పోటీలకు నాలుగు సార్లు పోయారని గుర్తుకు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ దగ్గర ఒక రూపాయి కూడా లేదు అని చెప్పి, రెండు వందల కోట్ల రూపాయలు అందాల పోటీలకు ఖర్చు పెట్టడం కరెక్టా? అని నిలదీశారు. మిస్ వరల్డ్ కాంటెస్టులకు మంత్రులంతా టూర్ గైడ్లుగా మారిపోయారని విమర్శించారు. మంత్రులు సొంగ కార్చుకుంటూ అందాల పోటీలో పాల్గొంటున్నారని సీపీఐ నారాయణ అన్నారని గుర్తుకు చేశారు. మిస్ వరల్డ్ బ్యూటీస్, కాళేశ్వరం మీద నోటీసులు ఇదే రేవంత్ రాజకీయం అని అన్నారు. మిస్ వరల్డ్ బ్యూటీస్‌కి కూడా రేవంత్ రెడ్డి చూపిస్తున్నదంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులు మాత్రమే అని అన్నారు. నిజాం కట్టిన చార్మినార్ లేదా కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులు తప్ప, కాంగ్రెస్ పార్టీ కట్టిన ఒక్కదానినైనా రేవంత్ రెడ్డి చూపించగలడా? అని ప్రశ్నించారు.

# జూన్ 2న 5లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం

మొదటి పేజీ తరువాయి

రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి పథకం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చిందని ఈ పథకానికి రూ.6,250 కోట్లు సబ్సిడీ రూపంలో ఇవ్వబోతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర జీడీపీ పెరిగే విధంగా ఈ పథకం రూపకల్పన చేశామన్నారు.

**సమన్వయానికి నోడల్ అధికారులు:**

అన్ని బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నది. ఇందులో ఉ ద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నది. ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రూ.21 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీకి సంబంధించిన డబ్బులను బ్యాంకుల్లో జమ చేశామని రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తున్నదని చెప్పారు. అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి ఇందిర సౌర గిరి జల వికాస పథకం తీసుకువచ్చాం రూ.12,600 కోట్లతో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను




సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకువచ్చేలా ఈ పథకాన్ని రూపొందించామన్నారు.

**వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్లకు పైగా వడ్డీలేని రుణాలు:**

రానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవ వనరులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ముందుకు వెళుతున్నదని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం. పరిశ్రమల్లో పనిచేయడానికి కావలసిన ట్రైనింగ్ ఇందులో ఇప్పిస్తామన్నారు. ప్రభుత్వం మూసీ పునర్జీవం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నదని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య వివిధ క్లస్టర్లతో పారిశ్రామికీకరణ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు.

# పాక్ ను మోకాళ్ల మీద నిలబెట్టిన త్రివిధ దళాలు

మొదటి పేజీ తరువాయి



మట్టిలో కలిపేశామన్నారు. ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నదని ఇక పాకిస్తాన్ కుట్రలు నడవనన్నారు. ఇకపై ఉగ్రవాద దాడి జరిగితే భారత్ సమాధానం ఇలాగే ఉంటుందని, శత్రువుల న్యూక్లియర్ బాంబు దమ్కీలకు భయపడేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా గురువారం 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్ నుంచి వర్చువల్ గా ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన మోడీ పాక్ మన వైపు వచ్చినప్పుడల్లా భారత్ దే గెలుపు అని ఇది పాత భారత్ కాదని ఇది నయా భారత్ అన్నారు. శత్రువులను ఎలా మట్టుబెట్టాలో ఇప్పుడు మన సైన్యమే డిసైడ్ చేస్తుందని అందుకు మా ప్రభుత్వ త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని చెప్పారు. పాక్ కుట్రల్ని ప్రపంచమంతా తెలిపేందుకు మన ఎంపీలు బయల్దేరారన్నారు. పాక్ నిజస్వరూపాన్ని ప్రపంచానికి చూపిద్దామన్నారు. ఆపరేషన్ సిందూర్ న్యాయానికి కొత్త రూపం అని ఈ ఆపరేషన్ ఆక్రోశం కాదని సమర్థ భారత రౌద్ర రూపం అన్నారు. భారత్ ను ఎప్పటికి తలదించుకోనివ్వనని సంచలన వ్యాఖ్యలు చేశారు.

**తెలుగు రాష్ట్రాల్లో నాలుగు స్టేషన్లు ప్రారంభం:**

దేశంలో గడిచిన 12 ఏళ్లుగా ఆధునిక మౌలిక సదుపాయలు కల్పించే మహా యజ్ఞం జరుగుతోందని ప్రస్తుతం భారత్ లో ఎటువైపు వెళ్లినా అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మౌలిక సదుపాయల రంగంలో గతంలో ఖర్చు చేసిన దానికంటే ఆరు రేట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. గురువారం మోడీ ప్రారంభించిన రైల్వే స్టేషన్లలో తెలంగాణలోని బేగంపేట, కరీంగనర్, వరంగల్, ఏపీలోని సూళ్లూరుపేట స్టేషన్లు కూడా ఉన్నాయి. అమృత్ భారత్ స్టేషన్లను ఆయా ప్రాంతాల ప్రత్యేకతలతో నిర్మించామని చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్ ను కాకతీయ రాజుల ఆర్కిటెక్చర్ శైలిలో నిర్మించామని చెప్పారు. కర్ణిమాత ఆశీర్వాదం తీసుకుని ఇక్కడికి వచ్చానని కర్ణిమాత ఆశీర్వాదంతో భారత్ అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందన్నారు.

**బుల్లెట్ ట్రైన్ కు ప్రయత్నాలు:**

గతంలో రైల్వేస్టేషన్ల ఎలా ఉండేవి ఇప్పుడు ఎలా ఉన్నాయో మీరే ఆలోచించాలన్నారు. ఈ రైల్వే స్టేషన్లకు ప్రజలే యజమానులు. శుభ్రంగా ఉంచుకోవాల్సి బాధ్యత ప్రజలదేనన్నారు. కశ్మీర్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తున్నాం. ముంబయి లో అటల్ సేతు ఏర్పాటు చేస్తున్నాం. తమిళనాడులో పంబన్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసుకున్నాం. బ్రాడ్ గేజ్ మార్గాల్లో మానవరహిత క్రాసింగ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 30 వేల కిలోమీటర్లకు పైగా కొత్త రైలు మార్గాలు వేయించామన్నారు. దేశంలో 70 మార్గాల్లో వందే భారత్ ట్రైన్లు నడుస్తున్నాయని దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ కోసం అడుగులు పడుతున్నాయని చెప్పారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి

హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని ఉన్నతాధికారులను చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ వేడుకలకు కావలసిన ఏర్పాట్లపై గురువారం ఉన్నతాధికారులతో సచివాలయంలో సమావేశమై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించనున్నట్లు చెప్పారు. అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటాని వివరించారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు.

**ప్రతీ శాఖ నుంచి ఓ నోడల్ అధికారి**

ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతీ శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం




కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్ను సిద్ధం చేయాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ మరియు సైనేజెస్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**లైవ్ టెలికాస్ట్ చేయండి.**

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని దీంతో పాటు జనరేటర్ బ్యాకప్ కూడా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ కమిషనర్ ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. డీజీపీ జితేందర్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, సమాచార పౌర సంబంధాల కమిషనర్ హరీష్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# తెలంగాణ రాజకీయాల్లో సంచలనం

మొదటి పేజీ తరువాయి

2001 నుంచి మన పార్టీలో ఉన్న వారు ప్రసంగిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. పార్టీ నేతలకు యాక్సెస్ ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ధూంధాం కార్యకర్తలను ఆకట్టుకోవడంలో మనం విఫలం అయ్యామని, బీజేపీపై ఇంకా బలంగా మాట్లాడితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో బీజేపీతో కేసీఆర్ పొత్తు పెట్టుకుంటారని చాలా మంది ప్రచారం చేస్తున్నారని, తాను కూడా బీజేపీ వల్ల చాలా ఇబ్బంది పడ్డానని పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందేమో డాడీ అని పేర్కొన్నారు. అంతే కాకుండా మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా బీజేపీకి మద్దతు ఇచ్చామన్న మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లిందని అన్నారు. ఈ పొలిటికల్ సినారియోను అడ్రెస్ చేయడానికి స్పెసిఫిక్ ప్రోగ్రామ్స్ గైడ్ లైన్స్ ఇస్తారని అంతా భావించారని, ఇప్పటికైనా 1-2 ప్లీనరీ పెట్టాలని సూచించారు. అంతే కాకుండా ఎస్సీ వర్గీకరణపై మాట్లాడలేదని, వక్ఫ్ చట్టం గురించి మాట్లాడలేదని పేర్కొన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను పాత ఇంచార్జ్‌లకు అప్పజెప్పడం వల్ల వాళ్లు తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని ఫీడ్ బ్యాక్ అందిందన్నారు. ఓవరాల్‌గా వరంగల్ సభలో ఇంకొంచెం పంచ్ ఆశించారని కానీ ఫైనల్‌గా లీడర్స్ క్యాడర్ సంతృప్తి చెందారని లేఖలో పేర్కొన్నారు.

# ఏర్పాటైన వాటర్ రిసోర్స్ రికవర్ సెల్ కమిటీ

హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అమృత్ 2.0 స్కీమ్ కింద చేపట్టే పనుల కోసం స్టేట్ లెవల్‌లో డబ్ల్యూ ఆర్ ఆర్ సీ (వాటర్ రిసోర్స్ రికవర్ సెల్) కమిటీని ఏర్పాటు చేస్తూ సీఎస్ రామకృష్ణ రావు జీవో జారీ చేశారు. హైదరాబాద్ సీడీఎంఏ చైర్మన్ గా వ్యవహరించనున్న ఈ కమిటీలో మరో 8 మంది అధికారులు ఉండనున్నారు. మున్సిపల్ శాఖ డిప్యూటీ సెక్రటరీ, వాటర్ బోర్డు ఎండీ, పవర్, ఇండస్ట్రీస్, ఇరిగేషన్ లేదా అగ్రికల్చర్ శాఖ నుంచి ఓ అధికారి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఈఎన్సీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) నుంచి ఓ అధికారి, అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మెంబర్లుగా ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పోలీసులు చేసిన ఆరోపణలు అవాస్తవం

హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ తనపై పోలీసులు చేసిన ఆరోపణలు అవాస్తవాలని, నేనేం తప్పు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టుకు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘించారని గతంలో నమోదైన కేసులో గురువారం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల కోడ్ బ్రేక్ చేశారని మెదక్, బేగంబజార్, నల్గొండ, మెదక్ పోలీస్ స్టేషన్ లలో రేవంత్ రెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా గురువారం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి తాను ఎలాంటి తప్పు చేయలేదని పోలీసులు చెబుతున్నవి అవాస్తవాలని చెప్పారు. పీసీసీ చీఫ్ గా ఉన్న సమయంలో ఈ తప్పుడు కేసులు పనమోదు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న కోర్టు జూన్ 12న తీర్పు ప్రకటిస్తామని పేర్కొంది. కాగా ముఖ్యమంత్రి హెూదాలో కోర్టుకు హాజరుకావడం రేవంత్ రెడ్డికి ఇది రెండోసారి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం


హైదరాబాద్, మే 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడైన ప్రభాకర్ రావుకు ప్రోక్లెయిమ్ నోటీసులు జారీ అయ్యాయి. దీంతో, జూన్ 28వ తేదీలోపు నాంపల్లి కోర్టులో హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు సహకరించకుండా ప్రభాకర్ రావు అమెరికాకు పారిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావుపై ఇప్పటికే లుక్ అవుట్ సర్క్యులర్, రెడ్ కార్నర్, పాస్ పోర్టు రద్దు సహా అమెరికాలో అక్రమంగా నివాసం ఉంటున్నట్లు పోలీసులు నాంపల్లి కోర్టులో దాఖలు చేసిన పలు పిటిషన్లలో వెల్లడించారు. ఈ క్రమంలోనే నాన్ బెయిల్ వారెంట్ జారీ కావడంతో ప్రకటిత నేరస్థుడి (ప్రోక్లెయిమ్ అఫెండర్)గా ప్రకటించాలని కోరుతూ జనవరిలో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు ఆమోదించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా జూన్ 28వ తేదీలోగా హాజరుకాకపోతే ఆయనకు సంబంధించిన ఆస్తులను కోర్టు తన అధీనంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఆస్తులను పోలీసులు జప్తు చేయనున్నారు. ఈ మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ఇంటికి పోలీసులు నోటీసులు అంటించారు. ఆ తర్వాత బహిరంగంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు విచారణకు హాజరైతే విచారణ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణలో వేగంగా రైల్వేల అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

అన్నారు. గురువారం వరంగల్, కరీంనగర్, బేగంపేట స్టేషన్లతో పాటు దేశ వ్యాప్తంగా మొత్తం 103 అమృత్ స్టేషన్ల ప్రారంభోత్సవంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. బేగంపేట వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి ఎంఎంటీఎస్ రెండో ఫేస్ ను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తామన్నారు. దసరా రోజు కొమురవెల్లి రైల్వే స్టేషన్ ను ప్రారంభిస్తామని తెలిపారు. కాజీపేటలో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కు ప్రధాని మోడీ స్వయంగా వచ్చి భూమి పూజ చేస్తే ఆ కార్యక్రమానికి మాజీ సీఎం రాకపోగా ఆయన కుమారుడు నన్ను విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్లాన్లు జరుగుతున్నాయని చెప్పారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాబోయే నాలుగేళ్లలో విప్లవాత్మక కార్యక్రమాలు రాష్ట్రంలో చేసి చూపుతామన్నారు. అనేక రైల్వే స్టేషన్లలో పనులకు భూసేకరణ సమస్య ఉందని రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని కిషన్ రెడ్డి కోరారు. దేశవ్యాప్తంగా 1300 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని 2026 లో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి జరగబోతున్నాయని చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్ లో అన్ని విభాగాల్లో మహిళా సిబ్బందే ప్రజలకు సేవలు అందించబోతున్నట్లు చెప్పారు.

# విద్యార్థులకు ఎన్టీయే నుంచి కీలక అప్‌డేట్




తెలంగాణ బ్యూరో, మే 22 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు ఎన్టీయే నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూల్స్/న్యూ సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6 మరియు 9 తరగతులకు దేశవ్యాప్తంగా సైనిక్ స్కూళ్లలో ప్రవేశాల కోసం గత నెల(ఏప్రిల్) 5న ఎగ్జామ్ నిర్వహించారు. ఈ తరుణంలో అడ్మిషన్స్ తీసుకోవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆన్‌లైన్ ఫలితాలు, స్కోర్ కార్డ్ మరియు కటాఫ్ మార్కులను తాజాగా విడుదల చేసింది. ఫలితాల కోసం విద్యార్థులు ఎన్టీఏ AISSEE అధికారిక వెబ్‌సైట్ https://exams.nta.ac.in/AISSEE ను సందర్శించండి. విద్యార్థులు వెబ్‌సైట్‌లోకి వెళ్లి లాగిన్తై అప్లికేషన్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. భవిష్యత్తు అవసరాల కోసం విద్యార్థులు స్కోర్ కార్డును ప్రింట్ తీసుకోవాలి. ఇక, అర్హత గల అభ్యర్థులకు త్వరలో కౌన్సిలింగ్ తేదీలను కేంద్రం ప్రకటించనుంది.

## రాజీవ్ యువ వికాసం పక్కాగా అమలు చేయాలి : ఎమ్మెల్యే మేఘా రెడ్డి



వనపర్తి, మే 22 తీన్మార్ న్యూస్ : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం పకడ్బందీగా అమలవ్వాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వనపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువ వికాసం కోసం దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరి వివరాలను విచక్షణతో పరిశీలించాలని సూచించారు. అర్హత గల ప్రతి దరఖాస్తుదారునికి పథకం లబ్ధి అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా వర్గీకరించి పరిశీలిస్తే అభ్యర్థుల ఎంపిక సులభంగా జరుగుతుందని అధికారులకు తెలిపారు. యువతకి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రూ. 6600 కోట్లు కేటాయించిందని ఆయన గుర్తు చేశారు. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగ రావు, ఎస్సీ సంక్షేమ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. యువత భవిష్యత్తు కోసం కీలకంగా ఉన్న ఈ పథకం అమలులో నిర్లక్ష్యం తగదని, పూర్తి స్థాయిలో బాధ్యతతో పనిచేయాలని అధికారులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశించారు.

## భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- వనపర్తి ఆర్డీఓ సుబ్రమణ్యం



వనపర్తి, మే22 తీన్మార్ న్యూస్: ఆది ఆంధ్ర సభ వ్యవస్థాపకుడు మాదారి భాగ్యరెడ్డి వర్మ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి ఆర్డీఓ సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. వర్మ 138వ జయంతిని పురస్కరించుకుని గురువారం వనపర్తి జిల్లా ఐ.డి.ఒ.సి. ఆవరణంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, ప్రజా సంఘాల నాయకులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, దళితులు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి భాగ్యరెడ్డి వర్మ జీవితాంతం శ్రమించారన్నారు. విద్య ద్వారానే దళితులు ఆత్మగౌరవాన్ని పొందగలరనే నమ్మకంతో హైద్రాబాద్‌లో దాదాపు 30 పాఠశాలలు స్థాపించారన్నారు. అదేకాలంలో సమాజంలో ఉన్న జోగినీ, దేవదాసి, వెట్టిచాకిరి వంటి వ్యవస్థలకు వ్యతిరేకంగా గళం ఎత్తి, సమాజంలో మార్పుకు పాటుపడ్డారన్నారు. ఆయన స్థాపించిన ఆది ఆంధ్ర సభ ద్వారా దళితులలో చైతన్యం నింపే ప్రయత్నం చేశారన్నారు. ఈ వేడుకలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.డి. అఫ్జలుద్దీన్, ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, పలువురు ప్రజా సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టానికి ఫలితం: జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపికైన అలేఖ్య యాదవ్‌ను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక



వనపర్తి, మే 22 (తీన్మార్ న్యూస్): నిజాయితీగా కష్టపడితే లక్ష్యాలు తప్పక సాధ్యమవుతాయన్న విషయాన్ని మిత్రుడు నాగరాజు కూతురు అలేఖ్య యాదవ్ మరోసారి రుజువు చేసింది. ఇటీవల ఇరిగేషన్ శాఖలో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా ఎంపికైన అలేఖ్య యాదవ్‌ను అఖిలపక్ష ఐక్యవేదిక ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు గురువారం ఆమె నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి, ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు పొందడాన్ని ప్రోత్సహించడమే మా ప్రధాన లక్ష్యం. అలేఖ్య యాదవ్ వంటి యువతీ యువకులు మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు, అని తెలిపారు. అలాగే, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి కృషి చేసి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. వనపర్తి జిల్లా పేరు గర్వంగా నిలిపే విధంగా యువత నడుచుకోవాలని వేదిక తరపున సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అలేఖ్య యాదవ్ తండ్రి నాగరాజు సహా కుటుంబ సభ్యులు, విజేత రాములు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కురుమూర్తి, యమదుగ్గి, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, మే 22 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, సంబధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులగా జిల్లాలో వాతావరణ మార్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్యస్థానంలోనే ఉండాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ముందస్తు ప్రణాళిక ప్రకారం మండల కేంద్రం, గ్రామ స్థాయిలో ఎలాంటి పరిస్థితలైనా ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది సిద్ధంగా ఉండన్నారు. జిల్లాలో గత ఏడాది కంటే నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ఇప్పటికే 90శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, మిగిలిన కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోళ్లు చేసి రవాణా వేగంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులను ధాన్యం కొనుగోళ్లు, రవాణాపై ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేయాలని, గ్రామ, మున్సిపల్ పరిధిలలో పక్కా సమాచారం సేకరించాలని అర్హులైన వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనుల్లో భాగంగా జిల్లాలో (41) నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సెగ్రిజేషన్ షేడ్స్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ దామోదర్ రెడ్డి, ఎంపిడిఓలు, తహసిల్దార్లు, తదితరులు ఉన్నారు.

## అర్హులైన పేదలకే ఇళ్లు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, మే22 తీన్మార్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హత కలిగిన పేద కుటుంబాలకే ఇళ్లు అందించాల్సిందిగా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఆయన శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కంభాళాపూర్ గ్రామంలో వడ్ల భారతమ్మ, శైలజ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్, అప్లోడ్ చేసిన ఫోటోలు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించలేదని గుర్తించారు. ఈ అనుమానంతో స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీలించిన కలెక్టర్, భారతమ్మ ఇల్లు శిథిలావస్థలో ఉండటాన్ని గమనించి ఆమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజ కూడా అర్హురాలిగా తేలడంతో ఆమె పేరును కూడా సిఫారసు చేశారు. తరువాత శ్రీరంగాపూర్ గ్రామంలోని నమూనా ఇల్లు పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం శేరుపల్లి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, ఇప్పటికే పక్కా ఇళ్లలో నివాసం ఉండే కొందరికి ఇళ్లు మంజూరు చేసినట్లు గుర్తించారు. అర్హత లేని వారి పేర్లను సిఫారసు చేసిన పంచాయతీ సెక్రటరీకి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌కు ఆదేశించారు. అలాగే, క్షుణ్ణంగా పరిశీలించకుండా అప్లోడ్ చేసిన మండల అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు పూర్తి పారదర్శకంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సరిగా పరిశీలించిన తరువాతే సిఫారసులు చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఇన్‌ఛార్జ్ యాదయ్య, హౌసింగ్ డీఈ విటోభా, తహసీల్దార్ మురళి, ఎంపీడీవో రవినారాయణ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఇంటర్మీడియట్ కళాశాల ఎత్తివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### కాటారం డివిజన్ కి తీరని నష్టం.. వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్పందించాలి
### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ



కాటారం, మే 22 (తీన్మార్ న్యూస్): కాటారం సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో గురుకుల ఇంటర్మీడియట్ కళాశాల ఎత్తివేయాలనే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) డిమాండ్ చేసింది. కాటారం డివిజన్. గురుకులాల ద్వారా పేద వర్గాలకు ప్రాధాన్యంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతుంది నేటి కార్పోరేట్ కళాశాల లక్ష్యం రూపాయల ఫీజులు వసూలు ప్రవేట్ కాలేజీలో ద్వారా ఫీజుల దోపిడీ వలన పిల్లలు చదువుకు దూరం అవుతారని వెంటనే మంత్రివర్యులు స్పందించాలని ఈ నిర్ణయాన్ని చేస్తూ నా నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఈ గురుకులాలను కొనసాగించాలని పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ కమిటీ సాగర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీ



జనగామ జిల్లా, మే 22 (తీన్మార్ న్యూస్): లింగాల ఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం, ఉపాధి హామీ పనుల పైన అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం కి సంబందించిన వెరిఫికేషన్, ఆన్లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి కావాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబందించి కూలీల కనీస వేతనం ఎక్కువ పడేటట్టుగా అవగాహన కల్పించాలని,ఎక్కువ మంది లేబర్ కి పని కల్పించాలన్నారు. రానున్న వర్షాకాల నేపథ్యంలో ఎక్కడెక్కడ మొక్కలు నాటుతున్నారని ఇందుకు సంబందించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.



## సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు భక్తుల రద్దీ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 22 (తీన్మార్ న్యూస్): సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు. పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

## సరస్వతి పుష్కరాలకి బయలుదేరిన మహా ముత్తారం ప్రజలు




మహా ముత్తారం, మే 22 (తీన్మార్ న్యూస్): గురువారం మహా ముత్తారం మండలం నుండి త్రివేణి సంగమం శ్రీ ముక్తేశ్వర కాళేశ్వర సరస్వతి పురస్కారాలకు బయలుదేరిన మహా ముత్తారం మండల ప్రజలు, తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహార శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈరోజు ఉదయం 9 గంటలకు ప్రతి గ్రామ పంచాయతీకి,నుండి పుష్కర స్థాన దర్శనంకు సంబంధించి బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. మండల ప్రజలందరూ పుష్కర స్నానము ఆచరించి, దర్శనం చేసుకొని తదనంతరం భోజన సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుంది. అనంతరం నాయకులు మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన,ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, %జుశ,గ్రాజ%, లింగ మల్ల శారద, దుర్గయ్య, కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్, ముక్కెర, రాజమల్లు గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, మాజి కో ఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్,మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రాజు నాయక్, మరపాక రాజేంద్రప్రసాద్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, మహిళా నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.


## భూపాలపల్లి రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం






భూపాలపల్లి, మే 22 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది భూపాలపల్లి నుంచి కాలేశ్వరం పుష్కర స్నానానికి వెళ్తున్న ఆటోను కాటారం నుంచి వస్తున్న కారు ఢీకొన్నది ఈ ప్రమాదంలో మహిళతోపాటు మరో ఇద్దరు తీవ్ర గాలి పాలనట్లు తెలుస్తుంది కితగాత్రులను కాటారం టోల్ ప్లాజా సిబ్బంది భూపాలపల్లి బందపడకల ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం ఘటన స్థలంలో కేతగాత్రుల కుటుంబాలు సభ్యులు ఆర్తనాదాలు వింటున్నాయి పరిస్థితి విషమించడంతో వంద పడకల నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు ప్రయాణంలో ఇద్దరు మృతులు చిట్యాల మండలం గుర్తించారు. ఆరుగురు తీవ్ర గాయాల పాలయ్యారు.

# ఎమ్మెల్యే రేవూరి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి





గీసుగొండ, మే 22 (తీన్మార్ న్యూస్): పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం గీసుగొండ మండల కేంద్రంలోని కొనయమాకుల రైతు వేదికలో గీసుగొండ, సంగెం మండలాల మరియు 15,16,17 డివిజన్లకు చెందిన 74 మంది లబ్ధిదారులకు 74లక్షల 8వేల584 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు.నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ, రేషన్ కార్డులు పంపిణీ, భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీ హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా గీసుగొండ మండలం కోనాయమాకుల గ్రామంలోని శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి



హనుమకొండ, మే 22 (తీన్మార్ న్యూస్): కార్మిక నల్ల చట్టాల రద్దు, కార్మికుల హక్కులు, వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం కార్మిక మాసోత్సవాల్లో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం సంయుక్తంగా రేపు అనగా శుక్రవారం 23-05-2025 ఉదయం 10 గంటలకు సంఘటిత, అసంఘటిత కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘటిత అసంఘటిత, ఉద్యోగ, రిటైర్డ్ ఉద్యోగస్తుల, ఆటో కార్మికులు, చిరు వ్యాపారులు, భవన నిర్మాణ రంగ కార్మికులు, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల, కార్మికుల సామాజిక ఆర్థిక భద్రతలకు రక్షణ, హక్కుల కల్పన కోసం ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## బొడ్రాల పండుగకు మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వానం



ఆత్మకూర్ మే 22 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో జూన్ మూడవ తేదీన జరగబోయే బొడ్రాల పండుగకు మరియు గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డిని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ నిర్మాణ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మతల్లి వడ్రాళ్ల పండుగకు తాను కూడా సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఎం శ్రీధర్ గౌడ్ రవికుమార్ యాదవ్ ఎస్టిడి శ్రీనివాసులు మణి వర్ధన్ రెడ్డి కోట్ల వెంకటేష్ బాలకృష్ణ రఘు పలువురు తదితరులు ఉన్నారు

## గ్రామ పాలనా అధికారుల పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



జనగామ జిల్లా, మే 22 (తీన్మార్ న్యూస్): ఈ నెల 25వ తేదీన జరగనున్న గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పేర్కొన్నారు. గురువారం, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి, వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, జిల్లా నుంచి (110) దరఖాస్తులు వచ్చాయని, అందులో (97) మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్ సుహాసిని, చీఫ్ సూపరింటెండెంట్ నర్సయ్య, అబ్జర్వర్ సిట్టింగ్ స్క్వాడ్ విక్రమ్ కుమార్, ఇన్విజిలేటర్ లు, పరిశీలన బృందాల సభ్యులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో నీటి సమస్యను తీర్చిన గడ్డమీది గాయత్రి శ్రీనివాసులు

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బీసీ కాలనీవాసులు**



ఆత్మకూర్ మే 22 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉండడంతో కాలనీవాసులు నీటి సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ వార్డు సభ్యుడు గడ్డమీది గాయత్రి శ్రీనివాసులు తమ సొంత నిధులతో 27,000 రూపాయలు వెచ్చించి చాటుకొని త్రాగునీటి పైప్లైన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొంత ఖర్చులతో త్రాగునీటిని ఏర్పాటు చేసిన గడ్డమీది గాయత్రి శ్రీనివాసులు కి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ప్రముఖులు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించిన సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ

**18004253424 కు కాల్ చేయండి**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ జిల్లా, మే 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ధాన్యం కొనుగొలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు, ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెం. 18004253424 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ, రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఘనంగా మాధరి భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి



హనుమకొండ జిల్లా, మే 22 (తీన్మార్ న్యూస్): షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లోదళిత ఉద్యమ నేత, వైతాళికుడు , మాధరి భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ గురించి ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై.వి గణేష్, మేన శ్రీను మాట్లాడుతూ ఆదిమూలవాసుల చైతన్య వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ అని, దళిత సంక్షేమం కోసం పాఠశాలలు వివిధ సంస్థలను స్థాపించి అందరికీ విద్య అందించాలని లక్ష్యంతో నడిబొడ్డున ఆది హిందూ భవన్ ను ఏర్పాటు చేసిన ఘనత భాగ్యరెడ్డి వర్మదని పేర్కొన్నారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ప్రభుత్వం కొనసాగిస్తూ వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ కూడా భాగ్యరెడ్డి వర్మని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఏ శ్రీలత, షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.జగన్ మోహన్, జి. అనిల్ కుమార్, కనకరాజు, శ్రీనివాస్, కవిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**

**అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్**



అమరచింత మే 22 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత పట్టణ కేంద్రంలో అమరచింత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సూచించారు సీసీ కెమెరాలవల్ల దొంగతనాలను నివారించవచ్చని గ్రామాల భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు. సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ సీసీ కెమెరా ఏర్పాటుకు సహకరించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో అమరచింత పోలీస్ శాఖ సిబ్బంది అమరచింత పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్టాపనకు మక్తల్ ఎమ్మెల్యేకు ఆహ్వానం




ఆత్మకూర్ మే 22 తీన్మార్ న్యూస్: వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో జూన్ 5వ తేదీన జరగబోయే శ్రీ శ్రీ పోచమ్మ మరియు గ్రామ దేవతలైన కోట మైసమ్మ కట్ట మైసమ్మ కర్రెమ్మ భూ లక్ష్మమ్మ బొడ్రాల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు గురువారం రోజు స్థానిక మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి ఆహ్వాన పత్రికను అందేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ నిర్మాణ సభ్యులు శ్రీధర్ గౌడ్ ఆత్మకూరు పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా పరమేష్ నల్గొండ శ్రీనివాసులు తులసిరాజ్ మొగిలి గంగాధర్ గౌడ్ మనివర్ధన్ రెడ్డి నాగేశ్వర్ హెచ్చి శ్రీనివాసులు యాదగిరి శెట్టి కోట్ల వెంకటేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 22 (తీన్మార్ న్యూస్): భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426 అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ మరియు మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

**కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం**

**అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ**

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్**

**కరీంగనర్,మే22 :** గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఏసీ/నాన్‌ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎలాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి-కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.

## పాక్ కాల్పుల విరమణకు సాగిలపడింది

**ఇందులో ట్రంప్ పాత్ర ఏ మాత్రం లేదు.. జైశంకర్ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీమే22 :** భారత్-పాక్ అణుయుద్ధాన్ని ఆపానని, కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి తానే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడాన్ని విదేశాంగ మంత్రి జైశంకర్ తోసిపుచ్చారు. విదేశీ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణపై తమ రెండు దేశాలు నేరుగా చర్చలు జరిపాయన్నారు. 'రెండు దేశాల ప్రతినిధులు హాట్‌లైన్‌లో మాట్లాడుకునేలా మాకు తగిన వ్యవస్థ ఉంది. మే 10న పాక్ ఆర్మీ నుంచి మాకు ఒక సందేశం వచ్చిందని, ఫైరింగ్ ఆపడానికి తాము సిద్ధంగా ఉన్నామని దాని సారాంశం' అని జైశంకర్ స్పష్టంచేశారు. అయితే ఈ పక్రియలో అమెరికా ఎక్కడ ఉందని అన్నారు. అలాగే ఉద్రిక్తతల సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను వెల్లడించారు. 'అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన ప్రధానితో మాట్లాడారు. ఆ దేశ విదేశాంగ మంత్రి నాకు ఫోన్ చేశారు. వారు పాకిస్థాన్‌తోను మాట్లాడారు. ఒక్క అమెరికానే కాదు మిగతా దేశాలు కూడా మనతో సంప్రదింపులు జరిపాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పుడు.. ఇతర దేశాల నుంచి కాల్స్ రావడం సహజమే. కాల్పుల విరమణ గురించి భారత్-పాక్ నేరుగా మాట్లాడుకున్నాయి. కాల్పులు ఆగాలంటే పాక్ నేరుగా మాతో మాట్లాడాలని అమెరికాతో సహా అన్ని దేశాలకు స్పష్టంచేశాం' అని మంత్రి క్లారిటీ ఇచ్చారు. పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంపై జైశంకర్ విమర్శలు చేశారు. 'మతం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత కుటుంబసభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడించారు.

## గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

**షెడ్యూల్ విడుదల చేసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**

**హైదరాబాద్,మే 22 :** గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ నెల 29 నుంచి జూన్ 10 వరకు ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు; అలాగే.. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు టీజీపీఎస్సీ తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన ఫొటో కాపీలు తీసుకురావాలని సూచించింది. హాజరు కాలేని అభ్యర్థులు, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటించి.. ఖాళీలు మిగిలిన సందర్భంలో అవసరమైతే అదనంగా ఇతర అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది.

# కేసీఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు

**కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో**

**కాంగ్రెస్, బీజేపీ దొంగలే**

**మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో**

**వరంగల్ సభ విజయవంతం**

**కాగానే నోటీసుల డ్రామాలు**

**అందాల పోటీలతో దుబారా ఖర్చులు**

**సిఎం రేవంత్, భట్టి మధ్యనా**

**ఈ అందాల పోటీలు**

**పార్టీ కార్యకర్తల సమావేశంలో**

**కెటిఆర్ విమర్శలు**




**హైదరాబాద్,మే 22 :** కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

**ప్రభాకర్ రావు ఇంటికి సిట్ టీమ్ నోటీసులు**



**హైదరాబాద్,మే 22 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇంటికి సిట్ టీమ్ చేరుకుని నోటీసులు అంటించారు. ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్‌గా ప్రకటించాలని నాంపల్లి కోర్టును పోలీసులు కోరారు. దీనికి సంబంధించి జనవరిలో పోలీసులు పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన న్యాయస్థానం రెండు రోజుల క్రితం కీలకమైన ఆదేశాలు ఇచ్చింది. ప్రభాకర్ రావు గడువులోపు న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. కోర్ట్ ఇచ్చిన గడువులోపు హాజరుకాకుంటే ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తామని కోర్టు తెలియజేసింది. ప్రభాకర్‌రావు ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తే ఆయన స్థిర, చర ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉంది. జూన్ 20 లోపు వ్యక్తిగతంగా న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో గురువారం తారామతిలోని ప్రభాకర్ రావు ఇంటికి పోలీసులు చేరుకున్నారు. అయితే ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఇంటికి పోలీసులు నోటీసులు అంటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు. అందులో భాగంగా పోలీసుల విచారణలో కీలకమైన అంశాలు వెలుగు చూశాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన తర్వాత ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నాడు. దీంతో సీబీఐకి తెలంగాణ సీఐడీ లేఖ రాసింది. దీనిపై స్పందించిన సీబీఐ.. ఇంటర్‌పోల్ సాయంతో రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసింది. అయినప్పటికీ ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు రాలేదు. దీంతో ఆయన పాస్‌పోర్టును కూడా సస్పెండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ప్రభాకర్ రావు విచారణకు రాకుండా డుమ్మాకొడుతూ వచ్చారు. మరోవైపు నాంపల్లి కోర్టు గతంలో ప్రభాకర్ రావుకు నాన్ బెయిలబుల్ వారెంట్ ఇచ్చింది. దాన్ని తెలంగాణ హైకోర్టులో ప్రభాకర్ రావు సవాల్ చేయగా... అక్కడ కూడా అతడికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. కొద్దిరోజుల క్రితమే ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హైకోర్టు కూడా ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు దారులన్నీ మూసుకు పోయాయని చెప్పుకోవచ్చు. దీంతో కచ్చితంగా పోలీసుల విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంది. ఒకవేళ కోర్టు ఇచ్చిన గడువులోపు విచారణకు ప్రభాకర్ రావు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

**జగిత్యాల,మే22 :** హనుమాన్ జయంతి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు కు భక్తులు భారీగా తరలివచ్చారు. అంజన్నను దర్శించుకునేందుకు వర్షంలోనూ కాలినడకన చేరుకున్నారు. ఆంజనేయస్వామి మాలధారులు దీక్షా విరమణ చేపట్టారు. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామున కొండగట్టులో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.



## ఆపరేషన్ సిందూర్ వేళ పాక్ దుస్సాహసం

**ఉగ్రమూకలను భారత్‌లోకి జొప్పించే యత్నం**

**తిప్పికొట్టిన సరిహద్దు బద్రతా దళం**

**న్యూఢిల్లీ,మే 22 :** ఆపరేషన్ సిందూర్ జోరుగా జరుగుతున్న వేళ పెద్ద సంఖ్యలో ఉగ్రమూకను భారత్‌లోకి పంపేందుకు పాక్ యత్నించింది. సరిహద్దు వెంబడి భారత్‌లోకి జొప్పించే ప్రయత్నం చేయగా భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. దీంతో ఉగ్రమూకలు భారత్‌లోకి రాకుండా అడ్డుకట్ట పడింది. ఈ విషయాన్ని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ధ్రువీకరించింది. మే 8వ తేదీన 45-50 మంది ఉగ్రవాదులను సరిహద్దులు దాటించి భారత్‌లోకి పంపించేందుకు పాక్ దళాలు తీవ్రంగా యత్నించాయి. ఇందుకోసం భారీగా షెల్లింగ్ కూడా చేపట్టినట్లు పేర్కొన్నాయి. బీఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్ఎస్ మండ్ ఓ ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 'మా జవాన్లు వారికి తీవ్ర స్థాయి-ంలో నష్టం కలిగించారు. పెద్ద ఎత్తున ఉగ్రవాదులు సరిహద్దులు దాటేందుకు వస్తున్నట్లు మా వద్ద ముందే సమాచారం ఉంది. వారి కోసం కాచుకు కూర్చొని.. గుర్తించగానే దాడులు నిర్వహించాము. ఆ గ్రూపులో దాదాపు 45-50 మంది వరకు ఉన్నారు. వారు మా వైపునకు వచ్చారు. దీంతో అదును చూసి వారిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాము. మేము ఊహించినట్లే తమ పోస్టుల నుంచి వారు భారీ స్థాయిలో కాల్పులు మొదలుపెట్టారు. ఈ క్రమంలో మేము అత్యంత కచ్చితత్వంతో కాల్పులు జరిపాము. దీంతో వారు తమ పోస్టులను వదిలేసి పలాయనం చిత్తగించారు. దాదాపు గంటన్నరలోనే వారికి మేము బుద్ధి చెప్పాము. వారి బంకర్లు, ఆయుధాలను ధ్వంసం చేశాము. వారు మరోసారి వస్తే పదింతల శక్తితో తిప్పికొట్టేందుకు మా జవాన్లు సిద్ధంగా ఉన్నారు. ఇందుకు సంబంధించి బీఎస్ఎఫ్‌కు స్పష్టమైన ఆదేశాలున్నాయి. బీఎస్ఎఫ్‌లోని మహిళా జవాన్లు కూడా పురుషులతో సమానంగా శత్రువులపై పోరాడే బాధ్యతలను నిర్వహించారు. వారిని చూస్తే మాకు గర్వంగా ఉంది' అని డీఐజీ వెల్లడించారు. బుధవారం పూంచ్‌లోని బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్‌ను జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్మీ, బీఎస్ఎఫ్ సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఆపరేషన్ సిందూర్ వేళ జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. మే 8వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో సాంబ జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దుల వద్ద ఈ పరిణామాలు చోటుచేసుకొన్నట్లు బీఎస్ఎఫ్ ఎక్స్ పోస్టులో వెల్లడించింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులు మృతి చెందినట్లు బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి.

# మానవ మనుగడకు సవాల్‌గా పర్యావరణ విధ్వంసం

**కర్బన ఉద్గారాలతో దెబ్బతింటున్న ప్రకృతి**

**పరిస్థితి ఇలాగే సాగితే మనావ జాతికి ముప్ప**



**న్యూఢిల్లీ,మే 22 :** వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వల్ల భూమ్మీద నివసిస్తున్న కోట్లాది జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. పెరుగుతున్న కాలుష్యం, జనాభా పెరుగుదల, రెట్టింపవుతున్న భూతాపం, సహజ వనరుల క్షీణత, వేగంగా విస్తరిస్తున్న ఎడారీకరణ, విచ్ఛిన్నమవుతున్న ఓజోన్ పొర వంటి పర్యావరణ విపత్తుల వల్ల కోట్లాది జీవులు తమ మనుగడను కోల్పోయే దుస్థితిని ఎదుర్కొంటున్నాయి. 1972లో స్టాక్‌హోంలో జరిగిన అంతర్జాతీయ పర్యావరణ సదస్సు 'వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వల్ల భూమ్మీద నివసిస్తున్న కోట్లాది జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, ఆందోళన వ్యక్తం చేసింది. పారిశ్రామిక యుగం ప్రారంభమైన అనంతరం వాతావరణంలోకి విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరుగటం వల్ల విలువైన జీవవైవిధ్యం ధ్వంసమైపోతుందని తెలిపింది. ఈ విధ్వంసాన్ని అరికట్టకపోతే రానున్న రోజుల్లో మానవాళి కూడా అనేక విపరిణామాను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ సదస్సు హెచ్చరించింది. ఐక్యరాజ్యసమితి ఒత్తిడి మేరకు 1997లో జపాన్‌లోని క్యోటోలో జరిగిన వాతావరణ సదస్సులో జీవరాశి మనుగడకు ప్రమాదంగా మారిన భూతాపానికి కారణమైన కర్బన్ ఉద్గారాలను కట్టడి చేయాలని, తద్వారా 1990 నాటి ఉష్ణోగ్రతల కన్నా 2 శాతం మించకుండా అన్ని ప్రపంచ దేశాలు చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. ప్రపంచవ్యాప్తంగా ఏటా పెరుగుతున్న భూఉష్ణోగ్రతల వల్ల కోట్లాది జీవుల మనుగడ ప్రమాదంలో పడింది. పెరుగుతున్న భూతాపం వల్ల ప్రతి సంవత్సరం 27వేలకు పైగా జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇదే పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న 30 సంవత్సరాలలో 20 శాతం జీవజాతులు పూర్తిగా అంతరించిపోతాయని జీవవైవిధ్య పితామహుడుగా పేరుగాంచిన ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త, ఎడ్వర్డ్.ఒ.విల్సన్ హెచ్చరించారు. అధికమవుతున్న భూతాపం ప్రభావం వల్ల ప్రపంచ వ్యాప్తంగా 24 శాతం క్షీరద జాతులు, 12 శాతం పక్షిజాతులు అంతరిచిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే 75 శాతం జన్యుపంటలు అంతరించిపోయాయి. రానున్న 20 సంవత్సరాలలో భూమ్మీద నివసిస్తున్న 620 రకాల వానర జాతులలో 120పైగా వానర జాతులు అంతరించిపోతాయంటున్న జీవశాస్త్రవేత్తలు, ఇప్పటికే ఈ పక్రియ ప్రారంభమయ్యిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉష్ణోగ్రతలతోపాటు వేగంగా తరిగిపోతున్న అటవీ వనరులు కూడా జీవరాశి మనుగడపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. భూమండలం మీద 90 శాతం జీవవైవిధ్యానికి ఆవాసాలుగా అలరారుతున్న సమశీతోష్ణ మండలాలలోని సతత హరితారణ్యాలు పెద్దయెత్తున నరికివేతకు గురికావటం వల్ల ఏటా 27 వేల జీవజాతులు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ అడవులు ఏటా 2 బిలియన్ టన్నుల కర్బన్ డై యాక్సైడ్‌ను శోషించుకుని భూతాపాన్ని తగ్గించడంలో తమ వంతు పాత్రను పోషిస్తున్నాయి. గడిచిన ఒక్క దశాబ్దంలోనే సుమారు 12 లక్షల హెక్టార్ల అడవులు నరికివేతకు గురయ్యాయని అంచనా. ఇప్పటికే సృష్టిలోనే అత్యంత అరుదైన జీవజాతులకు రక్షణ కేంద్రాలైన పగడపు దిబ్బలు 75 శాతం పైగా ధ్వంసమైపోయాయి. ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో పెరుగుతూపోతే అతి తక్కువ కాలంలోనే పగడపు దీవులు భూమ్మీద నుండి శాశ్వతంగా అదృశ్యమైపోయే అవకాశముంది.ప్రపంచ జీవవైవిధ్యంలో 8? వాటాను కలిగిన భారతదేశం అత్యంత జీవవైవిధ్యం కలిగిన దేశాల జాబితాలో 7వ స్థానంలో ఉంది. ప్రపంచంలోనే అరుదైన జీవవైవిధ్యాన్ని కలిగిన ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉంటే, బ్రెజిల్ రెండవ స్థానంలో ఉంది. ప్రపంచ దేశాలు అవలంబిస్తున్న పర్యావరణ వ్యతిరేక విధానాల వల్ల భూమ్మీద సమస్త జీవరాశుల మనుగడ సంక్షోభంలో చిక్కుకుంది. పరిమితమైన వనరులను వినియోగించుకుని, అపరిమితమైన ఆర్థికవృద్ధిని సాధించే దిశగా పారిశ్రామిన దేశాల ఆలోచన చేయాల్సిన సమయమిది. అప్పుడు మాత్రమే సహజవనరులపై ఒత్తిడి తగ్గి తిరిగి అవి పునర్జీవించే అవకాశముంటుంది. పెద్దయెత్తున కోల్పోయిన జీవావరణాన్ని తిరిగి పునరుద్ధరించగలిగితేనే కోల్పోయిన జీవవైవిధ్యాన్ని కూడా తిరిగి రక్షించుకోగలుగుతాం. దురదృష్టకరమైన అంశమేమిటంటే, ఇంతటి పర్యావరణ సంక్షోభంలో కూడా పారిశ్రామిక దేశాలు తమ వైఖరికి మార్చుకోకపోగా, మరింత అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి వల్ల కలుగుతున్న అనర్థాలు కళ్ల ముందు కనబడుతున్న ఈ దశలో వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించి పర్యావరణ రక్షణకు సిద్ధం కాకపోతే కోట్లాది జీవులకు అమ్మగా భావించే భూమాత మరుభూమిగా మారిపోతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. అదే జరిగితే మనిషి తన మరణ శాసనం తాను రాసుకున్నట్టే. గోవు ద్వారా అనేక పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు పొందటమేకాక గ్రామీణ ప్రజల ఆర్థికవృద్ధికి కూడా ఆవు ఎంతో తోడ్పడుతోంది. ఆవు పేడను ముఖ్యంగా పొడి రూపంలో చల్లితే ఖర్జూర పంట దిగుబడిని గణనీయంగా పెంచుతుందని పరిశోధనల ద్వారా తెలియవచ్చింది. అందుకనే గల్ఫ్ దేశాలు.. సౌదీ అరేబియాతోపాటు, కువైట్, యూఏఈ మొదలైన దేశాలు భారతీయ ఆవు పేడను ప్రధానంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఉదాహరణకు 2023?-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం దాదాపు రూ. 400 కోట్ల విలువైన ఆవు పేడ, సంబంధిత ఉత్పత్తులను ఎగుమతి చేసింది. రూ.125 కోట్ల విలువైన ఆవుపేడ, రూ.173.57 కోట్ల విలువైన ఎరువులను, రూ.88.02 కోట్ల విలువైన కంపోస్ట్ ఎరువులను భారత్? ఎగుమతి చేసింది. ఈ ఎగుమతుల పెరుగుదల భారతదేశ వ్యవసాయ ఎగుమతులను బలోపేతం చేయడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలను సృష్టిస్తున్నాయి. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాయి.

## ఫెమా నిబంధనలకు విరుద్ధంగా భూమి కొనుగోలు

**ఎమ్మెల్యే యశస్విని అత్త ఝాన్సీరెడ్డికి హైకోర్టు నోటీసులు**



**హైదరాబాద్,మే22 :** పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఝాన్సీరెడ్డితో పాటు ఆమె భర్త రాజేందర్ రెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. ఝాన్సీ రెడ్డి 2017లో తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొన్నారు. ఫెమా నిబంధనలను ఉల్లంఘించి భూమి కొనుగోలు చేసిందని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి పాస్ బుక్ మంజూరు చేశారని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లకు సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. భూమి విషయంలో విచారణ పూర్తి చేసి నివేదికను అందించాలని ఈడీ జాయింట్ డైరెక్టర్ కు నోటీసులు జారీ చేసింది హైకోర్టు. ప్రస్తుతం ఆమె పాలకుర్తి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని ఝాన్సీ రెడ్డి భావించారు. అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ ఝాన్సీ రెడ్డిని రంగంలోకి దించేందుకు ప్లాన్ చేసింది. అయితే చివరి నిమిషంలో ఝాన్సీ భారత పౌరసత్వంపై వివాదం చెలరేగింది. ఆమె ఎన్ఆర్ఐ పౌరసత్వం కారణంగా సమస్యలు వస్తాయని భావించి కోడలు యశస్వినీ రెడ్డిని బరిలోకి దింపారు. ఎర్రబెల్లిపై ఆమె విజయం సాధించారు. ఇక చాలా ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లిన ఝాన్సీ రెడ్డి అక్కడ ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఫౌండర్, ఫౌండర్ ప్రెసిడెంట్, అడ్వయిజరీ చైర్‌గా వ్యవహరించారు. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో పాటు పలు బిజినెస్‌లు చేశారు. అనంతరం తెలంగాణ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నికలకు చాలా కాలం క్రితమే స్వస్థలం పాలకుర్తికి వచ్చిన ఆమె.. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

## రూ. 2200 కోట్ల కిరు జల విద్యుత్ ప్రాజెక్టు అవినీతి

**కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌కు సిబిఐ నోటీసులు**

**న్యూఢిల్లీ,మే22 :** సుమారు రూ. 2200 కోట్ల విలువైన కిరు జల విద్యుత్ ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కాంట్రాక్టుల మంజూరుకు సంబంధించి అవినీతి కేసులో జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌కి ఉచ్చు బిగిస్తోంది. సీబీఐ ఆయనపై గురువారం ఛార్జిషీట్ దాఖలు చేసింది. కిష్త్వార్‌లో కిరు జల విద్యుత్ ప్రాజెక్టు టెంటర్ల పక్రియకలో జరిగిన అనుమానిత అక్రమాలకు సంబంధించిన కేసులో ఆయన ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ గవర్నర్‌గా ఆగస్టు 23, 2018 నుండి అక్టోబర్ 30, 2019 వరకు పనిచేసిన మాలిక్, రెండు ÷ళ్లను క్లియర్ చేయడానికి తనకు రూ. 300 కోట్ల లంచం ఆఫర్ చేశారని గతంలో ఆరోపించారు, ఇందులో కిరు విద్యుత్ ప్రాజెక్టుకు చెందినది కూడా ఉంది. ఈ కేసులో ఫిబ్రవరి 2024లో సీబీఐ దర్యాప్తులో భాగంగా ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్ లోని మాలిక్ నివాసాలతో పాటు 30కి పైగా ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. మాలిక్‌తో పాటు ఆయన సహచరులు, కిరు జలవిద్యుత్ ప్రాజెక్టు అమలు చేస్తున్న చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్ లిమిటెడ్(అ÷ఎఖఖఖఒ)తో సంబంధం ఉన్న అధికారులపై కూడా దాడులు జరిగాయి. అ÷ఎఖఖఖఒ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ చౌదరి, మాజీ అధికారులు ఎంఎస్ బాబు, ఎంకే మిట్టల్, అరుణ్ కుమార్ మిశ్రా, వీరితో పాటు పటేల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ వంటి అనేక మంది వ్యక్తులు సీబీఐ రాడార్‌లోకి వచ్చారు. సీబీఐ చెబుతున్న దాని ప్రకారం, బోర్డు 47వ సమావేశంలో రివర్స్ వేలం ద్వారా ఈ -టెండరింగ్ ద్వారా ప్రాజెక్టును తిరిగి టెండర్ చేయాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిని అమలు చేయలేదు, కాంట్రాక్టును చివరకు పటేల్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌కి ఇచ్చారు. అయితే, తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఈ దాడులు తనను బెదిరించే ప్రయత్నం అని సత్యపాల్ మాలిక్ అన్నారు. సీబీఐ చార్జిషీట్ తర్వాత, సత్యపాల్ మాలిక ఎక్స్ వేదిక ట్వీట్ చేశారు. 'నేను గత మూడు నుండి నాలుగు రోజులుగా అనారోగ్యంతో ఉన్నాను మరియు ఆసుపత్రిలో చేరాను. అయినప్పటికీ, ప్రభుత్వ సంస్థల ద్వారా నియంత నా ఇంటిపై దాడి చేస్తున్నాడు. నా డ్రైవర్ మరియు నా సహాయకుడిని కూడా అనవసరంగా దాడి చేసి వేధిస్తున్నారు. నేను రైతు కొడుకుని, ఈ దాడులకు నేను భయపడను. నేను రైతులతో ఉన్నాను.' అని అందులో పేర్కొన్నారు. లంచం ఆఫర్‌కి సంబంధించి సత్యపాల్ మాలిక్ బహిరంగ ఆరోపణల నేపథ్యంలో 2022లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత దర్యాప్తులో భాగంగా కాంట్రాక్టు మంజూరులో అవకతవకలు జరిగాయనే ఆధారాలు బయటపడ్డాయి.

## తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన

**సకాలంలో కొనుగోలు చేయకపోవడం ఆగ్రహం**

**ఆర్మూర్‌లో మొలకెత్తిన ధాన్యంతో రోడ్డుపై ధర్నా**





**నిజామాబాద్,మే22 :** తడిసిన ధాన్యంతో పాటు, కాంటాలకు తీసుకుని వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల కెనాల్ బ్రిడ్జి వద్ద మండల రైతులు గురువారం మహాధర్నా నిర్వహించారు. అకాల వర్షం వల్ల వరి ధాన్యంలో మొలకలు మొలిచిన ధాన్యాన్ని తీసుకువచ్చి రోడ్డుపై బైఠాయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధీమాగా ఉన్నామని అన్నారు. అయితే రైతులు పంటను అరబెట్టి కల్లాల వద్ద రాత్రింబవళ్లు కావలి ఉండి ధాన్యాన్ని సంచుల్లో నింపి ఎదురు చూస్తున్నామని అన్నారు. సంచులు హమాలీలా కొరత వల్ల కుప్పలు పోసి లారీల కొరకు ఎదురు చూస్తున్న వేళ అకాల వర్షంతో రైతులను ఆగమాగం చేశాయని అన్నారు. ప్రభుత్వం సొసైటీ మెప్మా మహిళా సంఘం, మార్కెటింగ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల వల్ల తడిసిన వరి ధాన్యం వెంటనే కొనాలని అన్నారు. మొలకలు మొలిచిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల కెనాల్ బ్రిడ్జి వద్ద మండల రైతులు గురువారం మహాధర్నా నిర్వహించారు. అకాల వర్షం వల్ల వరి ధాన్యంలో మొలకలు మొలిచిన ధాన్యాన్ని తీసుకువచ్చి రోడ్డుపై బైఠాయించారు. కలెక్టర్ మార్కెట్ కమిటీ అధికారులు వచ్చే వరకు రోడ్డుపై ధర్నా చేస్తామని రైతులు భీష్మించుకొని కూర్చున్నారు. వందలాది వాహనాలు ఎక్కడికంటే నిలిచి రవాణా సౌకర్యానికి ఇబ్బందిగా మారాయి. జిల్లా అధికారులకు అకాల వర్షాలు ఉన్నాయన్న సమాచారం ఉన్న వరి ధాన్యం కేంద్రాల వద్ద ఎందుకు నిర్లక్ష్యం చేశారని రైతులు ప్రశ్నించారు. సకాలంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి సంచులు నింపి ఆయా రైస్‌మిల్లులకు గోదాములకు పంపితే రైతులకు ఈ కష్టం వచ్చేది కాదని అన్నారు. ఇదంతా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని రైతులు వాపోయారు. మొలచిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ధర్నాను ఉధృతంగా ఉద్యమంలో చేపడతామని రైతులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఘటనా స్థలానికి ఏసిపి వెంకటేశ్వరరెడ్డి, పోలీసు బలగాలతో చేరుకొని, జిల్లా వ్యవసాయ కమిటీ అధికారులు, ఆర్డిఓ రాజాగౌడ్ ఫోన్ ద్వారా మాట్లాడి రైతులు చేసిన ధర్నాను విషయాన్ని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి రెండు రోజుల్లో ధాన్యాన్ని మెంత్తం బస్తాలలో నింపి ఆయా రైస్ మిల్ పంపిస్తానని పూర్తిగా హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## పాక్ నిఘా కార్యకర్తలతో సంభాషణ

**ఉగ్రవాదులతో లింక్ మాత్రం లేదు**

**యూట్యూబర్ జ్యోతి కేసులో పోలీసుల విశ్లేషణ**




**న్యూఢిల్లీ,మే22 :** యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు ఉపశమనం లభిస్తోంది. పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో జ్యోతి సంప్రదింపులు జరిపిందని, అయితే, ఉగ్రవాదంతో ఆమెకు ఎటువంటి సంబంధాలు లేవని పోలీసులు తేల్చారు. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో తెలిసి సంభాషించినప్పటికీ, ఆమెకు ఉగ్రవాద కార్యకలాపాలు లేదా గ్రూపులతో సంబంధం ఉందని ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, సాయుధ దళాల గురించి లేదా వారి ప్రణాళికల గురించి మల్హోత్రాకు ఎటువంటి అవగాహన లేదని హిసార్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఆమె కాంటాక్ట్‌లలో కొందరు పాకిస్తానీ నిఘా కార్యకర్తలని తెలిసినప్పటికీ, ఆమె వారితో టచ్‌లో ఉందని ఆయన అన్నారు. 'ఇప్పటివరకు, ఆమె ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నట్లు లేదా ఏదైనా ఉగ్రవాద సంస్థతో ఆమె అనుబంధానికి సంబంధించిన ఆధారాలు మాకు దొరకలేదు. ఆమె ఏదైనా ఖఎక్షలను వివాహం చేసుకోవా లనుకుంటున్నట్లు లేదా మతం మార్చుకోవాలనుకుంటున్నట్లు చిత్రీకరించే ఏ పత్రాన్ని మేము కనుగొనలేదు' అని ఎస్పీ చెప్పారు. మల్హోత్రాకి చెందిన మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, వీటితోపాటు, మే 18న అరెస్టయిన వీసా ఏజెంట్ హర్కిరత్ సింగ్‌కు చెందిన రెండు మొబైల్ ఫోన్‌లను విశ్లేషణ కోసం ల్యాబ్స్‌కు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు. 'జ్యోతి మల్హోత్రా ఐదురోజుల రిమాండ్‌లో ఆమెను కొన్ని కేంద్ర సంస్థలు విచారించాయి, కానీ ఆమె కస్టడీని మరే ఇతర ఏజెన్సీకి ఇవ్వలేదు. పబ్లిక్ డొమైన్‌లో వస్తున్నట్టు ఆమె 'డైరీ'లోని పేజీలు మా దగ్గర లేవు. తమ దగ్గర ఎటువంటి డైరీ లేదు,' అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలా ఉండగా, 33 ఏళ్ల ట్రావెల్ బ్లాగర్ అయిన జ్యోతి మల్హోత్రాను మే 16న పాకిస్తాన్ కార్యకర్తలతో సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నారనే ఆరోపణలతో అరెస్టు చేశారు. ఆమెపై అధికారిక రహస్యాల చట్టం, 1923లోని సెక్షన్లు 3,5 ఇంకా భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 152 కింద కేసు నమోదు చేశారు. రిమాండ్ కాలంలో ఆమెను, జాతీయ దర్యాప్తు సంస్థ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ప్రశ్నించారు.

## తారాస్థాయికి బిఆర్ఎస్ లుకలుకలు

**బిజెపితో పొత్తుకు కెసిఆర్ తహతహ**

**కవిత విమర్శలపై కెటిఆర్ సమాధానం చెప్పాలి**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్**



**హైదరాబాద్,మే22 :** బీఆర్ఎస్‌లో ముసలం తారాస్థాయికి చేరిందని ఎమ్మెల్సీ కవిత లేఖపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత రాసిన లేఖతో లుకలుకలు బయటపడ్డాయని చెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్ కలిసి పనిచేస్తోందని తాము చాలాకాలంగా చెబుతున్న మాటలను కవిత సమర్థించారని అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారని కవిత చెప్పకనే చెప్పిందన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. బీజేపీపైన పల్లెతు మాట మాట్లాడకుండా కేసీఆర్ వ్యవహరించిన తీరును కవిత కడిగి పారేసిందని అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనపడటం వల్లనే బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తున్నట్లు కవిత అంగీకరించారని ఆది శ్రీనివాస్ చెప్పారు. 'కవిత పచ్చి నిజాలు చెప్పారని.. మేం చాలా కాలంగా చెబుతున్నాం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ నియంతృత్వ వైఖరిని కూడా కవిత నిలదీశారు. పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేసీఆర్ ఒక్కరే ప్రసంగించడాన్ని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్ వైఖరిని ఆయన కూతురే తప్పుపడుతోంది. ఇక ప్రజలకు వాళ్లేమి సమాధానం చెబుతారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కవిత తేల్చి చెప్పింది. పార్టీ నాయకులను కలవకుండా ఏకపక్ష పోకడలకు పోతున్నారని ఆమె చెప్పారు. కవిత లేఖపైన బీఆర్ఎస్ నాయకత్వం స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలి. మా సీఎం రేవంత్ రెడ్డి మీద ఒంటి కాలిపైన లేస్తున్న కేటీఆర్ ముందు తన చెల్లికి సమాధానం చెప్పాలి' అని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.. 'కవితకు సమాధానం చెప్పకుండా ఇతర పార్టీలను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు. కల్వకుంట్ల కుటుంబంలో లుకలుకలు ఉన్నాయి. మాజీమంత్రి హరీష్‌రావు అలగడంతో ఇంటికి వెళ్లి కేటీఆర్ బతిమాలాడు. కవిత లేఖతో బీఆర్ఎస్ ఇద్దరికి మాత్రమే పరిమితం అయిందని తేలింది. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో జరిగిన దోపిడి గురించి కూడా కవిత ప్రశ్నిస్తే బాగుంటుంది. పంపకాలు, పదవుల్లో తేడా వచ్చి కేసీఆర్ కుటుంబంలో లేఖలు రాసుకుంటున్నారు. బీఆర్ఎస్ పని ఇక అయిపోయింది. కేటీఆర్.. ముందు నీ ఇళ్లు సరిదిద్దుకో. అధికారంలో ఉన్నప్పుడు ఫామ్ హౌస్‌లోనే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యాడు. కేసీఆర్ తీరును ఆయన కూతురే తప్పుపడుతోంది. ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి' అని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## ఇంటిగుట్టు బయటపడకుండా హరీష్‌తో మంతనాలు

**కాళేశ్వరం అద్భుతమైతే ఎందుకు కూలింది**

**కెటిఆర్ అపరిచితుడులో రెమో లాగా వ్యవహరిస్తున్నారు**

**భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు**

**న్యూఢిల్లీ,మే22 :** మాజీమంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు సరిగా పాలన చేయలేదని కేటీఆర్ చెల్లెలు కవిత చెప్పిందని అన్నారు. ఇంటి గుట్టు బయటకు రాకుండా కేటీఆర్ తన బావ హరీష్‌రావు ఇంటికెళ్లారని తెలిపారు. కాళేశ్వరం బ్రహ్మాండమైన ప్రాజెక్ట్ అని, మాజీ సీఎం కేసీఆర్ అంత పెద్ద ఇంజనీర్ దేశంలో లేరని కేటీఆర్ అనడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. భూగోళంలో ఇలాంటి ప్రాజెక్ట్ లేదని కేటీఆర్ గొప్పలు చెబుతున్నారని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై నాగం జనార్ధన్ రెడ్డి వేసిన కేసులో ఇచ్చిన తీర్పును కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేటీఆర్ ముడిపెడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. కేటీఆర్ అపరిచితుడు సినిమాలో రెమోలాగా వ్యవహరిస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సెటైర్లు గుప్పించారు. మిస్ వరల్డ్ పోటీలను తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని .. కానీ ఆ పోటీలను చూసి కేటీఆర్ అసూయ పడుతున్నారని విమర్శించారు. అందాల పోటీలు కేటీఆర్ ఊసు లేకుండా జరుగుతున్నాయని బాధపడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని సీబీఐ విచారణ చేయాలని నాగం జనార్ధన్ రెడ్డి గతంలో అడిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు నాగం జనార్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చెప్పుకొచ్చారు. నిజాం నవాబు చార్మినార్ కడితే, కేసీఆర్ కాళేశ్వరం కట్టారని కేటీఆర్ చెబుతున్నారని అన్నారు. నాగం జనార్ధన్ రెడ్డి కేసు ఎందుకు వేశారో ఆయన్ని అడిగితే తెలుస్తోందని చెప్పారు. కేసీఆర్‌కి మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను ఇచ్చామని గుర్తుచేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కట్టేందుకు తమ ప్రభుత్వం కొత్త అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ బ్రహ్మాండగా పాలన చేశారని తెలంగాణ ప్రజలు చెప్పాలి కానీ బీఆర్ఎస్ నేతలే చెబితే ఎలా అని ప్రశ్నించారు. ప్రత్యేక విమానాలు వేసుకొని ఇతర దేశాలకు కూడా కేసీఆర్ వెళ్లారని గుర్తుచేశారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ చూస్తానని అంటే కేసీఆర్ ప్రభుత్వం చూడనివ్వలేదని..10 కిలోమీటర్ల వరకు పోలీసులను పెట్టారని గుర్తుచేశారు.

# ఇంగ్లాండ్ టూర్‌కు భారత్ అండర్ 19 జట్టు ఎంపిక

## టూర్‌కు వైభవ్ సూర్యవంశీ సెలెక్ట్



భారత అండర్- 19 పురుషుల క్రికెట్ జట్టు వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 24న ప్రారంభం కానున్న ఈ పర్యటనలో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో మన కుర్రాళ్ల జట్టు ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు బీసీసీఐ గురువారం జట్టును ప్రకటించింది. ఈ జట్టులో ఐపీఎల్ యువ సంచలనం ఆయూశ్ మాత్రే సారథ్యం వహించనున్నాడు. అలాగే రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ కూడా ఈ టూర్‌కు సెలెక్ట్ అయ్యాడు. 16మందితో కూడిన జట్టును బీసీసీఐ ప్రకటించింది.

భారత 19 జట్టు: ఆయుశ్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సిన్హ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వైస్- కెప్టెన్ & వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), RS అంబరీశ్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ రావ్ పటేల్, ఖిలాన్ రావ్ పటేల్, హెన్త్ మహమ్మద్ ఈనాన్, ఆదిత్య రానా, అన్‌మోల్‌జీత్ సింగ్

**స్టాండ్ బై :** నమన్ పుష్పక్, డి దీపేశ్, వేదాంత్ త్రివేది, వికల్ప్ తివారీ, అలంకృత్ రాపోల్

# ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఆడాలని మెసేజ్‌లు వస్తున్నాయి

## ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బెన్ కట్టింగ్



ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బెన్ కట్టింగ్ పేరును రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులు అస్సలు మరిచిపోరు. ఐపీఎల్ 2016 ఫైనల్‌ను ఆర్‌సీబీ అభిమానులకు ఈ ఆసీస్ ఆటగాడు పీడకలగా మిగిల్చాడు. ఆ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన బెన్ కట్టింగ్.. బెంగళూరు వేదికగా ఆర్‌సీబీ జరిగిన ఫైనల్లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆరెంజ్ ఆర్మీకి టైటిల్ అందించాడు. చివర్లో బ్యాటింగ్ వచ్చి కేవలం 15 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 39 పరుగులు చేసిన బెన్ కట్టింగ్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 208 పరుగుల భారీ లక్ష్యాన్ని అందించాడు. ఆ తర్వాత డేంజరస్ క్రిస్ గేల్‌తో పాటు కేఎల్ రాహుల్‌లను ఔట్ చేసి ఆర్‌సీబీ పతనాన్ని శాసించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. తాజాగా ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మ్యాచ్ గురించి మాట్లాడిన బెన్ కట్టింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బెంగళూరులోని ఆ రాత్రిని అస్సలు మరిచిపోలేనని తెలిపాడు. తాను మర్చిపోదామనుకున్న అభిమానులు రోజు వందల మెసేజ్‌లతో గుర్తు చేస్తారని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఇతర జట్లలోకి రిప్లేస్‌మెంట్‌గా రావాలని రోజుకు 150 మెసేజ్‌లు వస్తున్నాయని చెప్పాడు. 'నేను నా ప్రైవేట్ ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌లను చూస్తే, ప్రతిరోజూ 150 మెసేజ్‌లు ఉంటాయి, అందులో RCBకి వ్యతిరేకంగా వచ్చే ఏ జట్టుకైనా ఐపీఎల్‌లో రీప్లేస్‌మెంట్‌గా అందుబాటులో ఉండగలవా?' అని అభిమానులు ప్రశ్నిస్తుంటారు'అని బెన్ కట్టింగ్ చెప్పుకొచ్చాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తన ప్రయాణాన్ని ఎప్పుడూ మరిచిపోలేనని చెప్పాడు.

# ఆర్సీబీలోకి ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు అదిరే న్యూస్. 17పాయింట్లతో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన ఆర్సీబీ, ఈసారి ఛాంపియన్‌గా నిలవడమే టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే జట్టులో కీలక మార్పు చేసింది. టీ 20 స్పెషలిస్ట్‌ను రంగంలోకి దింపింది. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరంటేఐపీఎల్ పునః ప్రారంభమైన తర్వాత ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్ భారత్‌కు వచ్చాడు. కానీ, అతడు ప్లేఆఫ్స్‌కు అందుబాటులో ఉండడం లేదు. మే 29న ఇంగ్లాండ్- వెస్టిండీస్ వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ నేపథ్యంలో బెతెల్ మళ్లీ తన స్వదేశం వెళ్లనున్నాడు. ఈ కారణంగా ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు దూరం కానున్నాడు. దీంతో ఆర్సీబీ అతడి రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. బెతెల్ స్థానంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సీఫెర్ట్‌ను తీసుకున్నట్లు గురువారం వెల్లడించింది. ఆర్సీబీకి టిమ్ సీఫెర్ట్‌తో రూ.2 కోట్లకు అగ్రిమెంట్ కుదిరింది. అతడు మే 24 తర్వాత జట్టుతో చేరనున్నాడు. ఈ సీజన్‌లో ఆర్సీబీ మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచే బెతెల్‌కు ఆఖరిది. ఆ తర్వాత బెతెల్ స్థానంలో సీఫెర్ట్ రానున్నాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మే 27న ఆర్సీబీ లీగ్‌లో తమ చివరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో సీఫెర్ట్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. కాగా, ఇప్పటి దాకా 66 టీ20లు ఆడిన సీఫెర్ట్ 142.86 స్ట్రైక్ రేట్‌తో 1540 పరుగులు చేశాడు. ఇందులో 80 సిక్స్?లు ఉండడం విశేషం. ఈ ఏడాది ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. 2025లో సీఫెర్ట్ 5 మ్యాచ్‌లు ఆడగా 207.50 స్ట్రైక్ రేట్‌తో 249 పరుగులు చేశాడు. ఇక సీఫెర్ట్ 2021లోనే ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. 2021- 22 రెండు సీజన్లలో కలిపి కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌తరఫున మూడు మ్యాచ్‌లు ఆడాడు. మే 23న బెంగళూరు చిన్నస్వామి వేదికగా ఆర్సీబీ- సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. దీంతో ఈ మ్యాచ్‌ను లఖ్‌నవూ ఎకాన స్టేడియానికి తరలించారు.

# గుజరాత్‌పై లక్నో ఘన విజయం

## సూపర్ సెంచరీతో విజృంభణ మార్ష్ మోత



అహ్మదాబాద్: ఐపీఎల్ ప్లేఆఫ్స్ బెర్తులు ఖరారైన వేళ..లీగ్‌లో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలనుకున్న గుజరాత్ టైటాన్స్ ఆశలు నెరవేరలేదు. గురువారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 33 పరుగుల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్ చేతిలో ఓటమిపాలైంది. గత పోరులో తమకు ఎదురైన ఓటమికి లక్నో ప్రతీకారం తీర్చుకుంది. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. మిచెల్ మార్ష్ (64 బంతుల్లో 117, 10 ఫోర్లు, 8 సిక్సర్లు), నికోలస్ పూరన్ (27 బంతుల్లో 56 నాటౌట్, 4 ఫోర్లు, 5 సిక్సర్లు) 20 ఓవర్లలో 235/2 స్కోరు చేసింది. సీజన్ ఆసాంతం రాణించిన టైటాన్స్ బౌలర్లు.. లక్నోతో మ్యాచ్‌లో తేలిపోయారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 202 పరుగులు చేసింది. షారుక్‌ఖాన్(57), రూథర్‌ఫర్డ్ (38) రాణించారు. ఓరూర్కీ (3/27), అవేశ్‌ఖాన్ (2/51), బదోని (2/4) గుజరాత్‌ను నిలువరించారు.

**మార్ష్ శతక గర్జన**

ఈ సీజన్‌లో ప్యూర్ బ్యాటర్‌గా బరిలోకి దిగుతూ సంచలన ఇన్నింగ్స్‌తో చెలరేగుతున్న మార్ష్.. గుజరాత్‌తో మ్యాచ్‌లోనూ అదే జోరును కొనసాగించాడు. సిక్సర్‌తో అతడి బాదుడు మొదలైంది. తొలి ఐదు ఓవర్లలో ఆశించిన స్థాయిలో విజృంభించలేకపోయిన మార్ష్, మార్క్ర్మ్ (36).. ఆ తర్వాత రెచ్చిపోయారు. రబాడా ఆరో ఓవర్లో మార్క్ర్మ్.. రెండు భారీ సిక్సర్లతో ఇన్నింగ్స్ గేర్ మార్చాడు. సాయికిషోర్ 10వ ఓవర్లో మార్క్ర్మ్.. లాంగాన్ వద్ద షారుక్ ఖాన్‌కు క్యాచ్ ఇవ్వడంతో 91 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. మార్క్ర్మ్ ఔట్ అయిన ఆనందం టైటాన్స్‌కు ఎంతో సేపు నిలువలేదు.

మూడో స్థానంలో వచ్చిన పూరన్ అండగా మార్ష్ రెచ్చిపోయాడు. 34 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేసిన అతడు.. రషీద్ ఖాన్ వేసిన 12వ ఓవర్లో 6, 4, 6, 4, 4తో 25 పరుగులు రాబట్టాడు. సిరాజ్ ఓవర్లో పూరన్ 4, 6, 4తో రెచ్చిపోవడంతో గుజరాత్ స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. అర్షద్ ఓవర్లో సింగిల్‌తో 56 బంతుల్లోనే మార్ష్ శతకం నమోదుచేశాడు. ఐపీఎల్‌లో అతడికిదే తొలి శతకం కాగా ఈ సీజన్‌లో ఓవర్సీస్ ప్లేయర్‌గా అతడిదే మొదటి సెంచరీ. ఆఖర్లో ధాటిగా ఆడే క్రమంలో మార్ష్ నిష్క్రమించాడు. మార్ష్, పూరన్ ద్వయం రెండో వికెట్‌కు 121 రన్స్ జోడించారు. లక్నో తరఫున రెండో వికెట్‌కు ఇదే అత్యుత్తమం. చివర్లో రిషభ్ పంత్ (16లి) తనదైన రెండు ట్రేడ్‌మార్క్ సిక్సర్లతో అభిమానులను అలరించాడు.

**గుజరాత్ బోల్తా:**

రికార్డు ఛేదనలో గుజరాత్ ఓపెనర్లు దూకుడుగా ఆడేందుకు యత్నించి విఫలమయ్యారు. సాయి సుదర్శన్ (21), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (35) బౌండరీలతో రెచ్చిపోయారు. కానీ ఓరూర్క్ ఐదో ఓవర్లో సుదర్శన్‌ను ఔట్ చేసి లక్నోకు తొలి బ్రేక్‌ను ఇచ్చాడు. అవేశ్ 8వ ఓవర్లో సమద్‌కు క్యాచ్ ఇచ్చాడు. 18 బంతుల్లోనే 3 బౌండరీలు, 2 సిక్సర్లతో వేగంగా ఆడిన బట్లర్ (33)ను ఆకాశ్ మహారాజ్ పదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత రూథర్‌ఫర్డ్(38), షారుక్‌ఖాన్(50 నాటౌట్) ఇన్నింగ్స్ బాధ్యతను భుజానేసుకున్నారు. వీర్దిదరు లక్నో బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ముఖ్యంగా షారుక్ దూకుడగా ఆడాడు. రూథర్‌ఫర్డ్‌ను అండగా చేసుకుంటూ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఇన్నింగ్ సాఫీగా సాగుతున్న క్రమంలో రూథర్‌ఫర్డ్‌ను ఓరూర్కీ ఔట్ చేయడంతో నాలుగో వికెట్‌కు 86 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఓవైపు సాధించాల్సిన లక్ష్యం పెద్దగా ఉండటం, బంతులు తక్కువ ఉండటంతో గుజరాత్‌కు ఓటమి తప్పలేదు.

**సంక్షిప్త స్కోర్లు**

లక్నో: 20 ఓవర్లలో 235/2 (మార్ష్ 117, పూరన్ 56లి, సాయి 1/34, అర్షద్ 1/36)బీ గుజరాత్: 20 ఓవర్లలో 202/9(షారుక్‌ఖాన్ 57, రూథర్‌ఫర్డ్ 38, ఓరూర్కీ 3/27, బదోని 2/4)

# 11వ సారి ప్లే ఆఫ్స్‌కు ముంబై..

మరో మ్యాచ్ మిగిలి ఉండగనే ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో 59 పరుగులతో నెగ్గిన ముంబై.. తమ కెరీర్లో 11వ సారి నాకౌట్ కు అర్హత సాధించింది. తాజా ఫలితంతో ఢిల్లీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇక ముంబైలోని వాంఖెడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్య కుమార్ యాదవ్ అజేయ ఫిఫ్టీ (43 బంతుల్లో 73 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ముఖేశ్ కుమార్ రెండు వికెట్లు తీసి టాప్ గా నిలిచినా, భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఇక ఛేజింగ్ లో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. మిడిలార్డర్ బ్యాటర్ సమీర్ రిజ్వీ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ శాంట్నర్ (3/11) పొదుపుగా బౌలింగ్ చేయడంతోపాటు మూడు కీలక వికెట్లు తీశాడు. బ్యాటింగ్ కు కష్టసాధ్యమైన ఈ పిచ్ పై ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై కాస్త కష్టపడింది. స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (5) వికెట్ కు త్వరగానే కోల్పోయిన ముంబైని.. ర్యాన్ రికెల్టన్ (25), విల్ జాక్స్ (21) ఆదుకున్నారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 25 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ నిర్మించారు. ఆ తర్వాత కొద్ది తేడాతో వీరిద్దరూ వెనుదిరిగినా, సూర్య మాత్రం తన మాస్ బ్యాటింగ్ చూపించాడు. ఆరంభంలో ఆచి తూచి ఆడిన సూర్య.. ఇన్నింగ్స్ స్లాగ్ ఓవర్లలో రెచ్చిపోయాడు. అగ్నికి వాయువు తోడైనట్లు చివర్లో నమన్ ధీర్ (24 నాటౌట్) వేగంగా ఆడాడు. అంతకుముందు తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (27) ఫర్వాలేదనిపించాడు. చివరి 21 బంతుల్లో 57 పరుగులను సూర్య, నమన్ సాధించడం విశేషం. అనారోగ్యం కారణంగా ఈ మ్యాచ్ కు రెగ్యులర్ కెప్టెన్ అక్షర్ పటేల్ దూరం కావడంతో ఢిల్లీ బలహీన పడింది. ఈక్రమంలో డుప్లెసిస్ నాయకత్వ బాధ్యతలు వహించాడు. అయితే కీలకమైన మ్యాచ్ లో భారీ టార్గెట్ ఛేదించడంలో ఢిల్లీ బ్యాటర్లు తేలిపోయారు. పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కేఎల్ రాహుల్ (11), డుప్లెసిస్ (6), అభిషేక్ పొరెల్ (6) లను కోల్పోయి, ఛేజింగ్ లో వెనకబడింది. ఈ క్రమంలో రిజ్వీతోపాటు విప్రజ్ నిగమ్ (20) కాస్త వేగంగా ఆడే ప్రయత్నం చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత రిజ్వీతోపాటు ట్రిస్టన్ స్టబ్స్ (2), అశుతోష్ శర్మ (18) త్వరగా ఔట్ కావడంతో ఢిల్లీ మ్యాచ్ నుంచి ఔటయిపోయింది. ఈ విజయంతో గుజారాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ లతోపాటు ముంబై కూడా టాప్-లో స్థానం సంపాదించి, ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది.






# రోహిత్ ప్రపోజల్‌కు బీసీసీఐ నో!

టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడం వెనుక సంచలన కారణాలున్నాయని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎంఎస్ ధోనీ తరహాలో తన వీడ్కోలును ప్లాన్ చేసుకునేందుకు రోహిత్ చేసిన ప్రతిపాదనను బీసీసీఐ తిరస్కరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రోహిత్ టెస్ట్ క్రికెట్?కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. 2014లో ఆసీస్ పర్యటనలో ఉన్నప్పుడు ఎంఎస్ ధోనీ సిరీస్ మధ్యలోనే టెస్ట్ క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే తరహాలో, త్వరలో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటనలో కొన్ని టెస్టు మ్యాచ్?లకు నాయకత్వం వహించి, ఆ తర్వాత సిరీస్ మధ్యలో టెస్టుల నుంచి వైదొలగాలని రోహిత్ భావించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ బీసీసీఐ సెలక్టర్ల ముందు ఒక ప్రతిపాదన ఉంచినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, హిట్?మ్యాన్ చేసిన ఈ ప్రతిపాదనకు బీసీసీఐ సుముఖత వ్యక్తం చేయలేదని తెలిపాయి. కీలకమైన ఇంగ్లాండ్ సిరీస్?లో జట్టు నాయకత్వంలో స్థిరత్వం ఉండాలని, సిరీస్ మధ్యలో కెప్టెన్ మారడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని సెలక్టర్లు భావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ ప్రపోజల్?ను సున్నితంగా తిరస్కరించారని, ఒకవేళ సిరీస్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే ఆటగాడిగా కొనసాగవచ్చునని చెప్పారట. అలాగే కెప్టెన్‌గా మాత్రం పూర్తి సిరీస్?కు ఒక్కరే ఉండాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు సమాచారం. దీంతో ఇంగ్లాండ్?తో సిరీస్?కు ముందే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మరోవైపు, రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కొద్ది రోజులకే విరాట్ కోహ్లీ కూడా ఆ ఫార్మాట్?కు గుడ్ బై చెప్పాడు. దీంతో భారత జట్టులో తీవ్ర నాయకత్వ లేమి ఏర్పడింది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ తదుపరి టెస్టు కెప్టెన్ ఎంపిక కోసం కసరత్తు చేస్తోంది. హిట్ మ్యాన్ స్థానంలో తదుపరి టెస్ట్ కెప్టెన్‌ను ఎంపిక చేసే క్రమంలో ఇప్పటికే గిల్, రిషబ్ పంత్ ఇద్దరితోనూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ అనధికారిక చర్చలు నిర్వహించినట్లు సమాచారం. బుమ్రా, గిల్ కెప్టెన్సీ రేసులో ముందంజలో ఉన్నారని కథనాలు వస్తున్నాయి. గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వడం గురించి బీసీసీఐలోని ఒక సెలక్టర్ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వైస్ కెప్టెన్‌గా అయితే బాగా సరిపోతాడని ఆ సెలెక్టర్ అన్నట్లు టాక్. అయితే భారత్ తదుపరి టెస్టు కెప్టెన్ ఎవరనేదానిపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ పర్యటనలో భారత జట్టుకు గిల్ నాయకత్వం వహించగలడని అభిప్రాయపడ్డాడు. రిషబ్ పంత్ వైస్ కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉందన్నాడు. 'భవిష్యత్ కెప్టెన్లు మన సూపర్ కెప్టెన్ల (ధోని, రోహిత్, కోహ్లీ) స్థాయికి చేరుకోవడానికి రెండేళ్లు పట్టొచ్చు. వారందరూ కెప్టెన్సీకి భిన్నమైన విధానాన్ని తీసుకున్నారు"భారత కెప్టెన్సీకి ప్రధాన పోటీదారులుగా గిల్, పంత్, శ్రేయస్ అయ్యర్‌ను చూసినప్పుడు ధోనీ, రోహిత్, విరాట్ వంటి ఆటగాళ్లను కలిసి చూసినట్లు అనిపిస్తుంది. గిల్ బహుశా ఎక్కువ పోటీతత్వం ఎదుర్కొంటాడు. ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు వెంటనే అంపైర్?ను అడుగుతాడు. రిషబ్ పంత్ స్టంప్స్ వెనుక నుంచి మ్యాచ్?లో చాలా ఉత్సాహంగా ఉంటున్నాడు. శ్రేయస్ అయ్యర్ కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు' అని సన్నీ వ్యాఖ్యానించాడు.

# రూరల్ బ్యాక్ గ్రౌండ్ నేపథ్యంలో పెద్ది

## శరవేగంగా రామ్‌చరణ్ షూటింగ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో రూపొందు తున్న భారీ చిత్రం 'పెద్ది' సినిమా షూటింగ్ జోరందుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'పెద్ది' సినిమా కోసం హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో ఒక భారీ గ్రామీణ సెట్‌ను నిర్మించారు. ఈ సెట్‌లో ప్రస్తుతం కీలక షెడ్యూల్ షూటింగ్ జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ఒక హై-ఆక్టేన్ యాక్షన్ సీన్‌తో పాటు కొంత టాకీ భాగం చిత్రీకరణ జరగనుందని సమాచారం. ఈ సెట్‌లో గ్రామీణ వాతావరణాన్ని అత్యంత సహజంగా రీక్రియేట్ చేసినట్లు తెలుస్తోంది, ఇది సినిమాకు ఒక ప్రత్యేకమైన ఆకర్షణను జోడిస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. తాజాగా, సినిమా టీం సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ చిత్రాల్లో రామ్ చరణ్‌తో పాటు దర్శకుడు బుచ్చిబాబు సానా, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ (మున్నాభాయ్ ఫేమ్) కలిసి కనిపించారు. దివ్యేందు శర్మ ఈ సినిమాతో తెలుగు సినిమాలోకి అడుగుపెడుతున్నారు, ఇది ఆయనకు తొలి తెలుగు చిత్రం కావడం గమనార్హం. 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌తో పాటు కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు, ఇది సినిమాకు మరో పెద్ద ఆకర్షణగా నిలుస్తోంది. సినిమాటోగ్రఫీని ఆర్. రత్నవేలు, ఎడిటింగ్‌ను నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్‌ను అవినాశ్ కొల్లా నిర్వహిస్తున్నారు. 'పెద్ది' ఒక రస్టిక్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమా 1980ల నాటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నేపథ్యంలో సాగుతూ, క్రీడల ద్వారా సమాజాన్ని ఏకం చేసే ఒక యువకుడి కథను చెబుతుందని తెలుస్తోంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో క్రికెటర్‌గా కనిపించనున్నారు, ఆయన రగ్గడ్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ ఆస్ట్రేలియాలో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నట్లు సమాచారం.

# పవన్ అభిమానులకు డబుల్ స్వీట్

## జూన్‌లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త! ఆయన నటిస్తున్న భారీ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జూన్ నెల నుంచి జోరందుకోనుంది. గతంలో సూపర్ హిట్ చిత్రం 'గబ్బర్ సింగ్' కాంబోలో దర్శకుడు హరీష్ శంకర్‌తో పవన్ కళ్యాణ్ మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం పూర్తి స్థాయి మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని సమాచారం, ఇది అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచుతోంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయ రంగంలో ఒక బలమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఆయన జనసేన పార్టీ అధ్యక్షుడిగా, డిప్యూటీ సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో, 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం ఆయన రాజకీయ ఇమేజ్‌కు ఎలాంటి భంగం కలిగించకుండా, అభిమానుల అంచనాలను అందుకునేలా రూపొందించే బాధ్యత దర్శకుడు హరీష్ శంకర్‌పై ఉంది. హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్‌లతో గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన నేపథ్యంలో, ఈ కాంబో మరోసారి మ్యాజిక్ సృష్టిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా సినిమా టీం ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తితో చేయి కలుపుతూ కనిపిస్తుండగా, ఆయన మెడలో ఆంజనేయ స్వామి లాకెట్ హైలైట్‌గా నిలిచింది. ఈ పోస్టర్ అభిమానుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఆంజనేయ స్వామి లాకెట్‌తో పవన్ కళ్యాణ్ లుక్, సినిమాలో ఆయన పాత్ర శక్తివంతంగా ఉంటుందని సూచనగా అనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే అభిమానుల్లో ఒక పండుగ వాతావరణం నెలకొంటుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్టర్‌తో ఆ ఉత్సాహం ఇప్పటికే మొదలైంది. సోషల్ మీడియాలో ఈ పోస్టర్ వైరల్‌గా మారింది, అభిమానులు తమ ఆనందాన్ని హ్యాష్‌ట్యాగ్‌లతో పంచుకుంటున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండటంతో, సినిమా గురించి మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.



## కేన్స్‌లో అమ్మ జ్ఞాపకాలు పలకరించాయ్: జాన్వీ

ఫ్రాన్స్ వేదికగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మే 13న ప్రారంభమైన ఈ ఈవెంట్ లో ఐశ్వర్య రాయ్, ఊర్వశి రౌతెలా, దిశా మదన్ తదితర భారతీయ ముద్దుగుమ్మలు తళుక్కుమన్నారు. రెడ్ కార్పెట్ పై నడిచి కెమెరాలకు పోజులిచ్చారు. ఈసారి తాజాగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ కూడా మొదటి సారిగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైంది. ఈ సందదర్భంగా లేత గులాబీ పొడవాటి గౌన్‌ను ధరించిన ఆమె, రెడ్ కార్పెట్‌పై హొయలొలికించింది. తన స్టైలిష్ అండ్ ట్రెడిషనల్ లుక్ తో తన తల్లి శ్రీదేవిని గుర్తుచేసింది. అయితే కేన్స్ లో అడుగు పెట్టడం గురించి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు తల్లిని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయింది.. జాన్వీ మాట్లాడుతూ.. 'హాలీడే ఎంజాయ్ చేయడానికి అమ్మ తరచూ మిమ్మల్ని ఇక్కడికి తీసుకువస్తుండేది. అమ్మకు కేన్స్ అంటే ఎంతో ఇష్టం. నాకు గుర్తున్నంతవరకు వరుసగా నాలుగు సంవత్సరాలపాటు వేసవి సెలవులకు ఇక్కడికే వచ్చాం. ఈరోజు నేను కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో తొలిసారి పాల్గొనడం నా కుటుంయానికి ఎంతో ప్రత్యేకమైన విషయం. నటిగా అమ్మ ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంది. ఆమెకు సంబంధించిన ప్రతి కార్యక్రమానికి నన్ను తీసుకువెళ్ళింది. ఆమె విజయాలను కుటుంబమంతా సెలబ్రేట్ చేసుకునే వాళ్లం. ఆ రోజులు మాకెప్పటికీ గుర్తుంటాయి. అలాంటిది ఈరోజు మేమంతా మళ్ళీ కేన్స్ లోకి అడుగు పెట్టాం.. నాతోపాటు నాన్న, చెల్లి కూడా వచ్చారు. అమ్మ లేకుండా ఇక్కడికి రావడం నాకెంతో బాధగా ఉంది. ఆమెను నేనెంతో మిస్ అవుతున్నాను' అని జాన్వీ కపూర్ తెలిపింది.

## ప్రణీతా సుభాష్ గ్లామర్ ఎటాక్.. మైండ్ బ్లోయింగ్!

పెళ్లి అయ్యి తల్లి అయిన తర్వాత కూడా గ్లామర్ పరంగా తానేమీ తగ్గలేదని మరోసారి నిరూపించింది నటి ప్రణీతా సుభాష్. ఈ మధ్య గ్లామర్ డోస్ తక్కువ చేసినా.. తాజాగా కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమె వేసిన రెడ్ గౌన్ లుక్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారీ స్లిట్‌తో, డీప్ నెక్ డిజైన్‌తో ఉన్న ఈ ఔట్‌ఫిట్‌లో ప్రణీతా నవ్వుతూ ఇచ్చిన పోజులు అభిమానులనే కాదు, నెటిజన్లను కూడా ఆకట్టుకుంటున్నాయి. శాంతను-నిఖిల్ డిజైన్ చేసిన ఈ ఎగ్జాటిక్ గౌన్ స్టైల్‌తో, ప్రణీతా అందం ఒక డిఫరెంట్ లెవెల్‌కు వెళ్లిపోయింది. ఇంతగానూ ఈ గ్లామర్ షోకి సోషల్ మీడియా నుంచి విపరీతమైన స్పందన వస్తోంది. " వావ్", "ప్రణీతా ఎవర్‌గ్రీన్ బ్యూటీ", "ఇంత గ్లామర్ తో కళ్లకు కనిపించటం మొదటిసారి" అంటూ కామెంట్లు గుప్పిస్తున్నారు ఫ్యాన్స్. ఆమె రీల్ మీదనే కాకుండా స్టిల్స్ పైనా భారీగా లైక్స్, షేర్లు రావడం విశేషం. తెలుగులో బావ, అత్తారింటికి దారేది వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రణీతా, తమిళం, కన్నడలో కూడా వరుసగా అవకాశాలు అందుకుంది. పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన ఆమె, ఇటీవల కొన్ని స్పెషల్ ఈవెంట్లలో మళ్లీ పబ్లిక్ అపియరెన్స్ ఇస్తోంది. తాజాగా ఆమె కాన్స్ 2025లో పాల్గొన్న లుక్‌తో మళ్లీ ఫిలిం క్రిటిక్స్ దృష్టిని ఆకర్షించింది. ఇక ఈ ఫొటోల్లో కనిపించిన ప్రణీతా కాన్ఫిడెంట్, స్టన్నింగ్ లుక్ చూసిన తరువాత.. ఆమెను మళ్లీ తెరపై చూడాలని కోరుకుంటున్నారు అభిమానులు. "గ్లామర్ పరంగా ఇంతగా ఆకట్టుకునే విధంగా మళ్లీ రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు. వయసు, జీవిత పరిస్థితులు ఎంత మారినా.. గ్లామర్‌ను కాపాడుకోవడం తనకు ఎంత సులువు అనేది.. ప్రణీతా ఈ ఫోటోలతో మరోసారి ప్రూవ్ చేసింది.. ఇకపోతే ప్రణీతా మరోసారి సినిమాల్లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.





## నార్త్ బ్యూటీ అయినా సౌత్ ప్రియురాలు!

మీనాక్షి చౌదరి కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతుంది. పట్టిందల్లా బంగారమే అవుతుంది. అమ్మడు ఏ సినిమా చేసినా హిట్ లెక్క. దీంతో మీనాక్షి సక్సెస్ కి సెంటిమెంట్ గా మారిపోయింది. ఈ ఏడాది 'సంక్రాతికి వస్తున్నాం'తో 300 కోట్ల క్లబ్ లో అడుగు పెట్టింది. ఏడాది తొలి సక్సస్ ఇదే. ప్రస్తుతం అమ్మడి లైనప్ లో రెండు...మూడు సినిమాలున్నాయి. ప్రస్తుతం ఫోకస్ అంతా తెలుగు పైనే పెట్టింది. ఇతర భాషల్లో ప్రయత్నాలు చేయలేదు. మార్కెట్ ఉండటంతో? రిస్క్ తీసుకోవడానికి ఎంత మాత్రం ఇష్టం లేదు. మీనాక్షి ట్యాలెంట్ కి స్టార్ లీగ్ లో చేరడానికి పెద్దగా సమయం పట్టదు. అలాగే సౌత్ ని అమ్మడు మరింత వంట పట్టించుకుంటుంది. హర్యానా నుంచి దిగిన బ్యూటీ సౌత్ కల్చర్ కు బాగా అలవాటు పడు తుంది. డ్రెస్ ల్లో కంటే చీరల్లోనే ఎక్కవగా కనిపిస్తుంది. చపాతీ, రోటీ కంటే దోసెలే ఇష్టమంటోంది. హైదరాబాద్లో ఫ్యావరెట్ స్పాట్ ఏది అంటే? ఠక్కున మరో ఆలోచన లేకుండా టీటీడీ అంది. నార్త్ బ్యూటీ లను అడిగితే రకరకాల ప్లేస్ లు చెప్పిన హీరోయిన్లు చాలా మంది ఉన్నారు. టీటీడీ అంటే ఇష్టమని చెప్పింది చాలా తక్కువ. సౌత్ ఇండియన్ ఫుడ్ ఇష్టమా? నార్త్ ఇండియన్ వంటకాలు ఇష్టమా? అంటే సౌత్ ఇండియన్ అనేసింది. పానీ పూరి ఇష్టమా? గోల్ గప్పా ఇష్టమా? అంటే తెలుగు వారు జుర్రేసే పానీ పూరి అంది. చీర కట్టుకోవడం ఇష్టమా? మోడ్రన్ దుస్తులంటే ఇష్టమా? అని అడిగితే ఆలోచించకుండా చీర-రవిక అంది. ఇలా అన్నింటి సౌత్ పై అభిమానాన్ని చాటింది. ప్రస్తుతం మీనాక్షి యవ సామ్రాట్ నాచైతన్య 24వ చిత్రంలో హీరోయిన్గా నటిస్తోంది. అలాగే 'అనగనగా ఒక రోజు' అనే మరో సినిమాలోనూ నటిస్తుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463